

ఇబ్బందుల్లో ఇంటిదీపం

- ఇటు ఇల్లు.. అటు ఆఫీసు
- బతుకు పోరాటంలో బహుముఖ పాత్ర
- కనిపించని ఒత్తిడితో మహిళల సతమతం
- అనారోగ్యం బారిన స్త్రీలు
- మానసికోల్లాసంతోనే రుగ్మతలు దూరం

సెంటర్‌స్ప్రెడ్‌లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

భద్రాద్రి
కొత్తగూడెం
16
ఆదివారం 20 ఆగస్టు 2017



దోమ.. ప్రాణాలు తీస్తోంది



- రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా నియంత్రణలోకి రాని జీవి
- ఏటేటా పెరుగుతున్న మలేరియా, డెంగ్యూ బాధితులు
- ఇరుజిల్లాల్లో మురికి వాడల పరిధిలో పాల్సిఫారం కేసులు అధికం

నేడు ప్రపంచ దోమల దినం



మురుగునీటి గుంతల్లో ఆయిల్‌బాల్లు వేసినా దోమలు నియంత్రణ సాధ్యమవడం లేదు.

సంవత్సరం	మలేరియా	సంవత్సరం	డెంగ్యూ
2011	3,171	2011	52
2012	1,153	2012	114
2013	1,697	2013	57
2014	2,990	2014	245
2015	1,822	2015	439
2016	1,081	2016	1,340
2017	432 ఇప్పటివరకు	2017	224 ఇప్పటివరకు

పై గణాంకాలన్నీ ఖమ్మం ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పటివి..

చిన్నప్రాణి.. చుక్కలు చూపిస్తోంది. వ్యాధికారకాలకు వాహకంగా పనిచేస్తూ మనిషి ప్రాణాలను కబళిస్తోంది. అపరిశుభ్ర వాతావరణాన్ని ఆవాసంగా చేసుకొని మానవాళిపై దండయాత్ర చేస్తోంది. ఆయిల్‌బాళ్లు, తెరలు, కాయిల్స్, రీ-ఫిల్స్ ఎన్ని వాడినా నన్ను ఏం చేయలేరంటూ సవాల్ విసురుతోంది. ఆ ప్రాణే దోమ.. నేడు ప్రపంచ దోమల దినం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

-భద్రాచలం

8



పర్ణశాల నారచీరల ప్రాంతం వద్ద మునిగిన సీతమ్మ విగ్రహం



ఆశ్రమ పాఠశాలగా మార్ నున్న అశ్వారావుపేట గిరిజన బాలుర వసతిగృహం

'గిరి' విద్యార్థుల కష్టాలకు చెక్!

- ఆశ్రమ పాఠశాలలుగా వసతిగృహాలు
- 18చోట్ల హాస్టళ్ల మార్పునకు గిరిజన సంక్షేమశాఖ ఆదేశాలు
- నేడు జీపీఎస్‌లలో అదనంగా ఉన్న 93మంది ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్
- వారంలోగా ప్రారంభించే అవకాశం

అరకొర గదులు.. కంపుకొట్టే మరుగుదొడ్లు... సమయం పాటించని ఉపాధ్యాయులు... రుచీపచి లేని భోజనం... ఇదీ గిరిజన వసతిగృహాల్లో పరిస్థితి. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వసతిగృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చేందుకు గిరిజన సంక్షేమశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో అదనంగా ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై పంపేందుకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించనుంది. -అశ్వారావుపేట రూరల్

11

కుండపోత!

- భద్రాద్రి వ్యాప్తంగా రెండోరోజూ జోరువాన
- 'కిన్నెరసాని' మూడు గేట్లు ఎత్తివేత
- 15 వేల క్యూసెక్కుల నీరు విడుదల
- 'తాలిపేరు' 11 గేట్ల నుంచి 42,150 క్యూసెక్కుల
- జిల్లావ్యాప్తంగా 41.2 మి.మీ వర్షపాతం
- చర్లలో అత్యధికంగా 84.4మి.మీ
- ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

16

ఆనందం.. విషాదం కావొద్దు

- 'చవితి' వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి
- ఉత్సవ కమిటీలకు కలెక్టర్ సూచన

3

సింగరేణి టర్నోవర్ రూ.17,853 కోట్లు

- నికర లాభాలు రూ. 395.38కోట్లు
- వార్షిక లెక్కలకు బోర్డు ఆమోదం

7

పాఠశాలలకు ఆర్‌ఎంఎస్‌ఏ నిధులు విడుదల



కొత్తగూడెం అర్బన్: రాష్ట్రంలోని 5,369 ఉన్నత పాఠశాలలకు రాష్ట్రీయ మాధ్యమిక సర్వశిక్ష అభియాన్ పథకం కింద 2017-18 సంవత్సరానికి రూ. 28. 195కోట్లు విడుదల చేస్తూ రాష్ట్రవిద్యాశాఖ కమిషనర్ (ఆర్‌సీ నెం: 5,689) ఉత్తర్వులు జారీచేశారు. గతంలో ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను సవరిస్తు కేంద్ర మానవ వనరులశాఖ కొత్తమార్గదర్శకాలను అమలుచేయాలని రాష్ట్ర విద్యాశాఖకు సూచించింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అన్ని పాఠశాలలకు నూతన మార్గదర్శకాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 109 ఉన్నత పాఠశాలలకు ఒక్కొక్కదానికి రూ. 50వేల వంతున రూ.54. 50లక్షలు మంజూరు చేసింది. దీంతోపాటు ఈ నిధులను ఏ విధంగా ఖర్చు చేయాలో మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒక్కొక్క పాఠశాలలకు మంజూరు చేసిన రూ. 50వేలలో సైన్స్, గణితం, సోషల్ కిట్లు, ప్రయోగశాల పరికరాలు, రసాయనాలు, ఆర్‌వోటీ,ఎల్‌సీడీ, ప్రాజెక్టు, వైఫై, హార్డ్‌డిస్కుకోసం రూ.20వేలు ఖర్చు చేయాలని సూచించారు. రూ.ఐదు వేలు పుస్తకాల కొనుగోలు, మాసపత్రికలు, దినపత్రికలు, స్పోర్ట్స్ పరికరాలు ఇతరత్ర వాటికోసం కొనుగోలు చేయాలని ఆదేశించారు. మంచినీరు, విద్యుత్, ఇంటర్నెట్, డిజిటల్ తరగతులు, కాంటిజెన్సీ తదితర వాటికోసం రూ.25వేలు ఖర్చు చేయాలని తెలిపింది. ఈ నిధుల వ్యయంలో రూ. 500లకు మించితే చెక్కు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.

నిత్యం సర్పార్చన.. మణుగూరు శివాలయం ప్రత్యేకత



మణుగూరు రూరల్: భద్రాద్రి కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలోని పాత మణుగూరు ప్రాంతంలో ఉన్న శివాలయం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఆలయంలోని శివలింగాన్ని కాకతీయులు ప్రతిష్ఠించిందిగా ప్రసిద్ధి. ఆలయంలోని శివలింగం మహిమగల శివలింగంగా ప్రాచుర్యం పొంది భక్తుల పూజలనందుకొంటోంది. గతంలో ఈ ఆలయంలోని శివలింగం వద్దకు ప్రతీ సోమవారం నాగుపాము వస్తూండేదని పెద్దలు చెపుతుండగా.. ఇప్పటికి నాగుల చవితిన నాగుపాము వస్తుంటుందని భక్తుల నమ్మకం. కాకతీయుల కాలంలో నిర్మించిన రామప్ప దేవాలయం, వేయిస్థంబాల గుడి, కూసుమంచిలోని శివాలయాలతో పాటు మణుగూరు నీలకంఠేశ్వర ఆలయ శివలింగాన్ని ఒకేసారి కాకతీయ రాజులు ప్రతిష్ఠించారని నాటి పెద్దలు చెబుతుండేవారు. కాకతీయులు శివలింగాన్ని ప్రతిష్ఠించగా.. శివలింగానికి నిత్యం పూజలు చేసేవారని.. కాలక్రమేన ఆ శివలింగం భూమిలోకి కూరుకు పోయింది. ఒకే గర్భగుడిలో శివలింగంపై మరో శివలింగం ఉండటం ఈ ఆలయ ప్రత్యేకత.

స్నేహితుడి స్ఫూర్తిగా
ఉద్యోగం సాధించా

తోట నాగరాజు, ఎస్ఐ , ఏన్కూరు



\- ఏన్కూరు

ఎస్ఐగా పనిచేస్తున్న తన స్నేహితుడిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి మేలు చేయాలనే తపనతో పోలీసుశాఖలో ఎస్ఐ ఉద్యోగం సాధించాడు ఆయువకుడు. రైతు కుటుంబంలో పుట్టి తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా వ్యవసాయ పనులు చేస్తూ మరోవైపు కష్టపడి చదివి ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచాడు ఏన్కూరు ఎస్ఐ తోట నాగరాజు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ఆత్మీయ పలకరింపు విశేషాలు ఇవీ..

రైతు కుటుంబం

వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం నేరెళ్ల మా సొంతూరు. తల్లిదండ్రులు రాజేందర్, లక్ష్మీ. మాది రైతు కుటుంబం. తమ్ముడు రాకేష్ ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు.

చదువుల నేపథ్యం

తన స్వగ్రామమైన నేరెళ్ల ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఐదోతరగతి వరకు చదివాను. సమీప గ్రామమైన అంబాలలో ఆరునుంచి పదోతరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివాను. హన్మకొండలో ఇంటర్, డిగ్రీ(బీఎస్సీ) పూర్తిచేశాను. ఆతర్వాత పోలీసుకానిస్టేబుల్‌గా కొన్నిరోజులుగా పనిచేశాను. సిక్‌లీవ్‌పై వెళ్లి ఎస్ఐగా పనిచేస్తున్న తన స్నేహితుడు కిరణ్‌ను ఆదర్శంగా తీసుకొని ఎస్ఐ ఉద్యోగానికి పరీక్ష రాసి ఉద్యోగం సాధించాను.

ట్రైనీ ఎస్ఐగా ముదిగొండలో..

శిక్షణ అనంతరం 2016లో ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా ఆరునెలలపాటు పనిచేశాను. ఆతర్వాత అదే సంవత్సరం సెప్టెంబర్ రెండోతేదీన ఏన్కూరు మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించాను.

పైరవీలకు తావు లేదు

పైరవీలకు తావులేకుండా ప్రజలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవాలన్నారు. పేదప్రజలకు, సమాజానికి పోలీసుశాఖ ద్వారా న్యాయం జరిగేలా చూడటమే నా లక్ష్యం. మండలంలో గుడుంబా, గుట్కా, రేషన్ బియ్యం తరలింపు తదితర వాటి పూర్తి నియంత్రణకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాన సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేశాం.

- కాళ్లుకోల్పోయిన వారికి ఆపన్నహస్తం
- సేవా దృక్పథాన్ని అలవర్చుకున్న న్యాయవాది
- ఏటా ఉచితంగా కృత్రిమ అవయవాల అందజేత
- రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా సామాజిక కార్యక్రమాలు
- ఎబోసెల్ఫ్ అవార్డుతో సత్కరించిన అంతర్జాతీయ సేవా సంస్థ



తరగతి గదిని ప్రారంభిస్తూ..



మానవతావాది మల్లాది

సంపాదించిన దాంట్లో దానాలకు కొంత కేటాయిస్తున్నారు మల్లాది వాసుదేవరావు. సన్నిహితులంతా ఆయన చేతికి ఎముక లేదంటుంటారు. వృత్తిరీత్యా అడ్వొకేట్ అయిన ఈ దానశీలి తల్లిదండ్రుల నుంచి సేవాభావాన్ని పునికిపుచ్చుకొన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ పరుల సేవలో ఆనందాన్ని వెతుకుతున్నారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేస్తూ నడక నేర్పుతున్నారు. బడుల్లో సౌకర్యాలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు.

ఖమ్మం స్పోర్ట్స్

యాచకులకు పైసా విదల్చని ఈ రోజుల్లో కాళ్లు కోల్పోయిన వారికి నేనున్నానంటూ ఆపన్నహస్తం అందించే వ్యక్తి మల్లాది వాసుదేవరావు. అనుకోకుండా జరిగే ప్రమాదాలవల్ల, డయాబెటిక్ ప్రభావంవల్ల కొందరు కాళ్లు కోల్పోతుంటారు. రెండు కాళ్లు ఉంటే సరే ఒక్కకాలు లేకపోయినా వారు పడే బాధ వర్ణనాతీతం. అలాంటివారి బాధలు తీర్చడానికి ఖమ్మం నగరంలోని ఒక లింబ్‌సెంటర్‌ను ఏర్పరిచి కాళ్లు కోల్పోయినవారికి కృత్రిమ కాళ్లను అందజేయడం ప్రారంభించారు. గతంలో ఎవరికైనా ప్రమాదం జరిగి కాలు కోల్పోతే రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్‌లో ఉన్న సవాయ్ మాన్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ ద్వారానే కృత్రిమ కాళ్లను అందించేవారు. అక్కడికి ఎన్నో వ్యయప్రయాసలతోవెళ్లి కృత్రిమ కాలును అమర్చుకొని వచ్చేవారు. అలాంటి బాధలులేకుండా రోటరీక్లబ్ సహకారంతో ఖమ్మం నగరంలోనే కృత్రిమ కాళ్లను అందించాలనే ఆలోచన మల్లాది వాసుదేవరావుకు వచ్చింది.

ఇతర సామాజిక కార్యక్రమాల్లో సేవలు

రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా ప్రభుత్వ ఆసుపత్రులకు అధునాతన యంత్రపరికరాలు అందించడం, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మరుగుదొడ్లు నిర్మించడం బెంచీలు అందించడం, శుభ్రమైన నీటిని అందించే పరికరాలు ఇవ్వడం, పాఠశాలల్లో మొక్కలు పంపిణీచేయడం తదితర కార్యక్రమాల్ల చురుగ్గా పాల్గొంటూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

స్వతహాగా న్యాయవాది

భద్రాచలం సమీపంలోని యటపాక పంచాయతి పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన మల్లాది వాసుదేవరావు వ్యవసాయ కుటుంబంనుంచి వచ్చారు. తల్లిదండ్రులు విశ్వనాథం, ప్రభావతమ్మ అడుగుజాడల్లో నడిచి పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. న్యాయవాద వృత్తిని నిర్వహిస్తూనే సామాజిక ప్రవృత్తిని బాధ్యతగా తీసుకొన్నాడు. రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవలే సర్వీస్ ఎబోసెల్ఫ్ (చేయాల్సిన దానికంటే ఎక్కువ సేవ) అవార్డును అందుకున్నారు.

భూదానంలోనూ ముందే..

తండ్రి విశ్వనాథం 70వ దశకంలో జటాయుపాకం మండపానికి ఐదు ఎకరాలు, హరితకాలనీకి నివాసానికి సుమారు పది ఎకరాలు విరాళంగా ఇస్తే ఆయన కోవలోనే మల్లాడివాసుదేవరావు 1975-76లో గిరిజను కాలనీకి యాదువుల, బీసీ కాలనీకిసుమారు 20 ఎకరాలు భూమిన దానంచేశారు.

పలురకాల బాధ్యతలు

న్యాయవాదవృత్తిని కొనసాగిస్తూ పేదవారికి తక్కువ ఖర్చుతో న్యాయసంబంధిత సహాయం చేస్తూ రోటరీ ఇంటర్రేనషనల్ క్లబ్‌కు గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టేబుల్‌టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా క్రీడారంగానికి తన సేవలను అందిస్తున్నారు. గతంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసిన అనుభవం ఉండడంతో పేదప్రజలకు తక్షణ అవసరమైన న్యాయసలహాలను ఉచితంగా ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



కాలనీకి భూమిని విరాళంగా అందజేసిన సందర్భంలో...



మల్లాది ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లు

ఆనందం.. విషాదం కావొద్దు

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు


వినాయక చవితి ఉత్సవాలపై జిల్లా అధికారులతో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు,

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి విషాదం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వివిధ శాఖాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ హాలులో ఉత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. విగ్రహాలు, మండపాలు, మైకు ఏర్పాటుకు పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని చెప్పారు. మండపాల్లో విద్యుత్ ఏర్పాట్లు చేసేందుకు విద్యుత్‌శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి భక్తులు నడుచుకోవాలని సూచించారు. గోదావరిలో నిమజ్జనం చేయడానికి మన జిల్లా నుంచేకాక ఇతర జిల్లాల నుంచి విగ్రహాలు భద్రాచలం తీసుకొచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు ఉండవద్దని చెప్పారు. కరకట్టపై విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖాధికారులకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండ రక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రాంతంలో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అధిక సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున మూడు క్రేన్లను ఏర్పాటు చేయాలని, గత సంవత్సరం 549 విగ్రహాలు గోదావరిలో నిమజ్జనం చేసినట్లు తెలిపారు. నిమజ్జనానికి ముందు తర్వాత రోజుల్లో కొత్తగూడెం, పాల్వంచ, సారపాక, భద్రాచలంలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండ ఆనందంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా భక్తులకు పోలీస్ అధికారులకు సహకరించాలని చెప్పారు. పండుగను వైభవంగా జరుపుకోవడానికి మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎత్తైన విగ్రహాల ఏర్పాటు వల్ల తరలించేందుకు ఇబ్బందులు వస్తాయని, అది గమనించి భక్తులకు ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ రాంకిషన్, ఉత్సవ కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగా చార్యులు, గుమలాపురం సత్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మినీ లోకం



ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

రాష్ట్ర పరిశీలకుడు డా. సాయిరాం

కరకగూడెం: తట్టు,పొంగు నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాను తప్పక పిల్లలకు వేయించాలని వ్యాక్సిన్ కమిటీ రాష్ట్ర పరిశీలకుడు డా. సాయిరాం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కరకగూడెం ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు. సమత్ భట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ పోలెబోయిన తిరుతపయ్యతో మూడోరోజు వ్యాక్సిన్ ప్రారంభించారు. తొమ్మిది సంవత్సరాల నుంచి 15సవత్సరాల పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలోహెచ్‌ఈవో గొంది వెంకటేశ్వర్లు, ఎఎన్‌ఎం కళావతిపాల్గొన్నారు.

వ్యాక్సిన్ గురించి వివరించాలి

గుండాల: తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ గురించి, ప్రతి పిల్లాడి తల్లిదండ్రులకు వివరంగా చెప్పాలని అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్‌నాయక్ కోరారు. శనివారం మండలంలోని ముత్తాపురంలోని తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించి, వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. అనంతరం గుండాల పీహెచ్‌లో ఆశా వర్కర్లకు మలేరియా కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో డీఈఎంవో చంద్రశేఖర్, వైద్యులు నాగశశి, సుకుమార్, అరుణ, భువనేశ్వరి పాల్గొన్నారు.

గిరిజన యువతకు ఉపాధి..

అవకాశాలు కల్పిస్తాం

ఐటీడీఏ జాబ్‌మేనేజర్ హరికృష్ణ

జూలూరుపాడు: గిరిజన నిరుద్యోగ యువతకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని ఐటీడీఏ జాబ్ మేనేజరు వి. హరికృష్ణ తెలిపారు. శనివారం జూలూరుపాడులోని సెర్ప్‌కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండలంలో గతఏడాది ఎంతమంది లబ్ధిదారులకు ట్రైకార్ యూనిట్లను అందించిన వివరాలను ఏపీఎం సత్యనారాయణ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఇల్లెందు, భద్రాచలం, హైదరాబాద్ తదితర చోట్ల ఉన్న శిక్షణ కేంద్రాల్లో గిరిజనులకు టైలరింగ్, కంప్యూటర్స్, మార్కెటింగ్, హోటల్ మేనేజ్‌మెంట్ భవన నిర్మాణ తదితర రంగాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం ఉపాధి అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే మండల స్థాయి జాబ్ మేళా కార్యక్రమాలను ఏర్పాటు చేసే విధంగా తమశాఖ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందించామన్నారు. నిరుద్యోగ గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ మండల ఏపీఎం సత్యానారాయణ రాజు,సీసీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



రికార్డును పరిశీలిస్తున్న హరికృష్ణ

సహకార సంఘాలతో అభివృద్ధి

డీసీవో మైఖేల్ బోస్

ములకలపల్లి:సహకార సంఘాల ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా సహకార అధికారి (డీసీఓ) మైఖేల్ బోస్ పేర్కొన్నారు. ములకలపల్లి గుడ్ షెపర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఏర్పాటు, ఉపయోగాలు అనే అంశంపై వివిధ గ్రామాల గిరిజన మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సహకార సంఘాలతో గ్రామాలు,మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు తద్వారా దేశం త్వరగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పొదుపుతో కుటుంబాల్లో ప్రశాంతమైన సంతోషకరమైన పండగ వాతావరణం ఏర్పడుతుందని, త్వరగా అభివృద్ధి చెందడానికి సహాయపడతాయని చెప్పారు. అనంతరం అసిస్టెంట్ రిజిస్ట్రార్ లీలాధర్ సంఘాలు రిజిస్ట్రేషన్ విధి విధానాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి పీఏసీఎస్ మాజీ సీఈఓ కే. సాంబశివరావు, సంస్థ న్యాయవాది గరికే సంపత్ కుమార్, జీ. సురేష్ కుమార్, డి. పాపారావు, కే. సుజాత, మండలంలోని వివిధ గ్రామాల గిరిజన మహిళా రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైఖేల్ బోస్

ధాన్యం కేంద్రాల ఏర్పాటుకు

నివేదికలు ఇవ్వాలి

సంయుక్త కలెక్టర్ రాంకిషన్

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు చేయడానికి జిల్లాలో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు సంయుక్త కలెక్టర్ రాంకిషన్ పేర్కొన్నారు. శనివారం తన చాంబర్‌లో ధాన్యం కొనుగోలు చేయడానికి తీసుకోవలసిన చర్యలు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ, జీసీసీ, సహకార, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనిపై రైతులకుఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎంత ధాన్యం కొనుగోలు చేసేదీ నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ అమృతరెడ్డి, మార్కెటింగ్ ఏడీ నరేందర్, వ్యవసాయ, జీసీసీ, రైస్ మిల్లర్స్ నాయకులు పాల్గొన్నారు.

ట్రైకార్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

అశ్వాపురం: మండలంలో ట్రైకార్ రుణాలు పొందేందుకు గిరిజన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో జి.శ్రీదేవి కోరారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మండలానికి మొత్తం 64 యూనిట్లు మంజూరు కాగా మొండికుంట ఆంధ్రాబ్యాంకు పరిధిలో 19 ఏపీజీవీబీ పరిధిలో 26 ఎస్‌బీఐ వ పరిధిలో 19యూనిట్లు కేటాయించామన్నారు. అర్హులైన అభ్యర్థులు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



మణుగూరులోని ఓ అంతర్గత రహదారి

జోరు వాన..

- వరినాట్లకు సిద్ధమైన రైతులు
- చెరువులను తలపిస్తున్న పొలాలు
- స్తంభించిన జనజీవనం
- పలు గ్రామాలకు రాకపోకలు బంద్
- అధ్వానంగా అంతర్గత రహదారులు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతన్నలో ఆనందాన్ని నింపాయి. వరినాట్లకు సిద్ధమయ్యారు. భారీగా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. జనజీవనం స్తంభించింది. పలు గ్రామాలకు రాకపోకలు బందయ్యాయి. అంతర్గత రహదారులు అధ్వానంగా తయారయ్యాయి.



ఐకేపీ కార్యాలయం ఎదుట నిలిచిన నీరు

స్తంభించిన జనజీవనం

మణుగూరు: రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వానకు మణుగూరు తడిసి ముద్దైంది. గురువారం రాత్రి మొదలైన వర్షం శనివారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా పడుతుండటంతో జనజీవనం స్తంభించింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో అంతర్గత రహదారులు బురదమయంగా మారాయి. మట్టిరోడ్లన్నీ చిత్తడిగా మారడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. శనివారం మణుగూరులో సుమారు ఐదు సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మణుగూరులోని కోడిపుంజుల వాగు ప్రవాహం ప్రారంభమైంది.



సారపాకలో ఓ రహదారి దుస్థితి

పొంగిన వాగులు, వంకలు

అశ్వాపురం: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న ఎడ తెరిపి లేని వర్షానికి పలు వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. పొలాలన్నీ జలమయమయ్యాయి. శనివారం మండలంలో 34.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. జోరున కురుస్తున్న వర్షానికి రైతుల వరినాట్లకు సిద్దమయ్యారు. అశ్వాపురం-గొందిగూడెం గ్రామాల మధ్య ఇసుక వాగు పొంగి ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలకు స్వల్ప అంతరాయం ఏర్పడింది. మండలంలో పల చెరువులు కుంటల్లోకి నీరు చేరింది. తుమ్మల చెరువు ఆయకట్టు కింద రైతులు వరినాట్లు ముమ్మరం చేశారు.



జలమయమైన సారపాక రహదారి

చినుకు పడితే చిత్తడే..

సారపాక: పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో జోరుగా కురుస్తున్న వర్షానికి అంతర్గత రహదారులు చిత్తడిగా మారాయి. రాజీవ్‌నగర్ గాంధీగర్, ఒడియా క్యాంపు, సుందరయ్యనగర్, గ్రామ పంచాయతీల వెనుక బజారులో చినుకుపడితే చిత్తడిగా మారుతున్నాయి. నడవడానికే ప్రజలు అవస్థలు పడుతున్నారు.



అశ్వాపురంలో దమ్ములు చేస్తున్న దృశ్యం

చెరువులను తలపిస్తున్న పొలాలు

బూర్గంపాడు: రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పంటలు పచ్చబడ్డాయి. మండల వ్యాప్తంగా వరితోపాటు, పత్తి, మిరప, ప్రత్యామ్నాయ పంటలు, సుబాబుల్, జామాయిల్ పంటలు సాగు చేస్తున్నారు. పలు చోట్ల అంతర్గత రహదారులు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.



అశ్వాపురంలోని అంతర్గత రహదారి

రాక పోకలు బంద్

గుండాల: మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గుండాల-నర్సాపురం మధ్య మల్లన్నవాగు ఉధృతి కారణంగా రోళ్లగడ్డ, దేవళ్లగూడెం, కన్నాయిగూడెం, నర్సాపురం తండా, రోళ్లగడ్డ తండా గ్రామాలకు రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఏడుమెలికల వాగు, కిన్నెరసాని వాగుల ఉధృతి కారణంగా పాలగూడెం, ఎలకలగడ్డ, ఘణాపురం, సాయనపల్లి, దామరతోగు, కొమ్ముగూడెం, సజ్జలబోడు, నాగారం గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రాలేక పోతున్నారు. శెట్టుపల్లి పంచాయితీలోని నడివాగు, దున్నపోతుల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో, పంచాయితీలోని ఆరు గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి.



బూర్గంపాడు పొలంలో చేరిన నీరు

జల్లేరువాగు ప్రవాహం..

ఆళ్లపల్లి: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మర్కోడు-అడవిరామారం గ్రామాల మధ్య జల్లేరువాగు శనివారం కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించింది. దాంతో వాగుదాటేందుకు గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. ద్విచక్ర వాహనదారులు వాగులో పడరాని పాట్లు పడ్డారు. తునికి బండల, ఇప్పనపల్లి, తీగలంచ, రాయిలంక గ్రామాల ప్ర జలు మండల కేంద్రానికి వచ్చేందుకు జల్లేరువాగుతో ఇబ్బందులు పడ్డారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రాంతాలకు రాకపోకల్లో అంతరాయం ఏర్పడింది.



మల్లన్నవాగు దాటుతున్న గిరిజనులు

కరకగూడెంలో..

కరకగూడెం: మండలంలో గురువారం అర్ధరాత్రి నుంచి శనివారం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. అడవుల ఉంచి వచ్చే వర్షం నీరుతో వాగులు, వర్రీలు, చెరువులలో నీటిమట్టం పెరిగింది.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

మణుగూరు: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మణుగూరు డివిజన్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక స్నేహ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మణుగూరు ఎస్ఐ కుమారస్వామి, ఎస్‌బీహెచ్ మేనేజర్ రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరికీ గ్రూప్ బీమా సంబంధించి పత్రాలను, ఐడీ కార్డులను అందజేశారు. అనంతరం ఎస్ఐ కుమారస్వామి, ఎస్‌బీహెచ్ మేనేజర్ రమణ మాట్లాడుతూ.. ఫొటోగ్రాఫర్లంతా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ మంచి గుర్తింపు పొందాలన్నారు. అందరూ ఐక్యంగా ఉంటూ.. ముందుకు సాగాలన్నారు. ఫొటో అనేది ఎంతో తియ్యని గుర్తున్నారు. అటువంటి వృత్తిలో ఉన్న వారికి మంచి ప్రాధాన్యం ఉంటుందన్నారు. వృత్తిలో ఉన్న వారంతా తప్పక లైసెన్సులు, బండి కాగితాలు కలిగి ఉండటం తప్పని సరన్నారు. తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బాలభారతి పాఠశాలకు క్వింటా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్ రావు, సభ్యులు కృష్ణమోహన్, రైసాబ్, కరుణాకర్‌లతో పాటు 70 మంది సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ కుమారస్వామి

ట్రైనీ కానిస్టేబుళ్ల 'స్వచ్ఛభారత్'



పాల్గొన్న ట్రైనీ కానిస్టేబుళ్లు

కరకగూడెం: కరకగూడెం గ్రామంలో ట్రైనీ కానిస్టేబుళ్లు శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కొండ మహేష్, ముట్టేని సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.

బీమా సొమ్మును సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

అశ్వాపురం: పార్టీ బీమా సొమ్మును మృతుల కుటుంబ సభ్యులు సద్వినియోగపర్చుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని జగ్గారం గ్రామానికి చెందిన వాంకుడోతు పద్మ టీఆర్‌ఎస్‌లో పనిచేస్తోంది. ఆమె ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించడంతో పార్టీ తరపున రూ.రెండు లక్షల బీమా మంజూరైంది. ఈ సొమ్మును శనివారం మృతురాలి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల నాయకులు లక్ష్మారెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



బీమా సొమ్మును అందజేస్తున్న దృశ్యం

'ఆశ్రమ పాఠశాలల్లో అవినీతి ప్రక్షాళనకు పోరాటం'

భద్రాచలంటౌన్: ఆశ్రమ పాఠశాలల్లో అవినీతిని వదిలించేందుకు గ్రామసభల పోరాటాన్ని కొనసాగించనున్నట్లు జీఎస్పీ రాష్ట్ర కన్వీనరు సోందె వీరయ్య అన్నారు. శనివారం గడ్డం వెంకన్నబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశ్రమాల్లో ప్రతి పైసా విద్యార్థికే ఖర్చు అయ్యే విధంగా గ్రామసభలో తీర్మానం చేయిస్తామన్నారు.

సారా రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని పలు కాలనీల్లో భద్రాచలం ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. వారి నుంచి ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎనిమిది లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. ఈ దాడుల్లో భద్రాచలం ఎక్సైజు సీఐ ఎల్.జయశ్రీ, ఎస్ఐ పి.శైలజ, హెడ్ కానిస్టేబుల్ వీరబాబు పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

● ఉదయభాస్కర్	ఫిదా
● విజయభాస్కర్	మాయామాల్
● గోపాలకృష్ణ	గౌతమ్ నంద
● శివం (సారపాక)	ఫిదా

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	: 7680026361
ఎంపీడీఓ	: 9440906956
ఎస్ఐ	: 9440795307
ఎంఈఓ	: 9912170410
రేంజిఅధికారి	: 9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	: 9440811554
మండల ఏఓ	: 7288894265
పీఆర్ జేఈ	: 9440564966
ఈఓఆర్డీ	: 9492091891
ఎక్సైజు సీఐ	: 9440902683
వెటర్నరీ వైద్యుడు	: 9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	: 9989027131
నరసాపురం పీహెచ్‌సీ	: 8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	: 9963300896
తాలిపేరు డీఈ	: 7075238444
ఇరిగేషన్ ఏఈ	: 9100040649
టెలికాం ఏఈ	: 9441558855

చర్లలో జోరు వర్షం..

● పొంగుతున్న వాగులు, వంకలు ● అధ్వానంగా రహదారులు

చర్ల: చర్ల మండలంలో రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తుంది. కుండ పోతగా కురుస్తున్న వర్షంతో మండలవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన వీధులు జలమయం అయ్యాయి. డ్రెయిన్లు పొంగి పొర్లుతున్నాయి. రహదారులపైకి నీరు చేరుకుంది. మండలంలోని



ఎర్రంపాడు వాగు దాటుతున్నమహిళ

రొటింత వాగు, జెర్రిపోతుల వాగు, తరి వాగులు పొంగి పొర్లుతున్నాయి. వాగులు, చెరువులు నిండుకున్నాయి. భారీగా కురుస్తున్న వర్షాలతో అన్నదాత ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. కొద్ది రోజులుగా వర్షాలు లేక ఎండి పోయిన పంటలకు ఈ వర్షాలు ప్రాణం పోశాయి. మండలంలోని ఈతవాగు పొంగడంతో రహదారి పైకి నీరుచేరింది. రాక పోకలు సాగించడానికి గోంపల్లి, మొగళ్లపల్లి ఇతర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉంజుపల్లి సమీపంలోని దీపాల వాగు పొంగి పొర్లింది. వద్దిపేట, పూసుగుప్ప, టేకులేరు గ్రామాలతోపాటు మరి కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. బత్తినిపల్లిలోని పెద్దవాగు పొంగడంతో బత్తినిపల్లి, ఎర్రంపాడు గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి.



వర్షంలో పాఠశాలకు..



పొంగితున్న జెర్రిపోతుల వాగు

రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం

భద్రాచలం: స్వామి వారికి నిత్య కల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా తొలుత సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం నిర్వహించారు. అనంతరం మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో కల్యాణాన్ని వీక్షించి.. తరిం చారు.

పర్ణశాల రామాలయంలో..

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల రామాలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శనివారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తిరుమంజనం, నూతనవస్త్రాలంకరణ, ఆలయ ప్రదక్షిణ, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షబంధనం, గోత్రదారణల అనంతరం కళ్యాణక్రతువును నిర్వహించారు. అర్చకులు భార్గవాచార్యులు పూజలు జరిపించారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

ఘనంగా ఫొటోగ్రాఫర్స్ డే



పళ్లు అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

దుమ్ముగూడెం: మండలపరిధి లక్ష్మీనగరంలో శనివారం ఫోటోగ్రాఫర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రఫీ పితామహుడు లూయీస్ డాగుర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ములకపాడు పీహెచ్‌సీలో రోగులకు పళ్లు, రొట్టెలను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, మూర్తి, కోశాధికారి నాగేశ్వరరెడ్డి, సాగర్, నరేష్, ప్రవీణ్, సాయిలు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ముద్దాయికి జైలుశిక్ష

భద్రాచలంటౌన్: చెల్లని చెక్కు కేసులో రూప్పా దుర్గా ప్రసాద్‌కు ఆరు నెలల జైలు శిక్ష, రెండు లక్షల రూపాయల నష్ట పరిహారం, రూ.పది వేల జరిమానా విధిస్తూ భద్రాచలం జ్యూడీషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బుల్లికృష్ణ తీర్పునిచ్చారు. సారపాక గ్రామానికి చెందిన గడ్డం సంపూర్ణ నుంచి అదే గ్రామానికి చెందిన ఐటీసీ ఉద్యోగి దుర్గా ప్రసాద్ కుటుంబ అవసరాల కోసం రూ.ఏడు లక్షలు అప్పుగా తీసుకున్నారు. అప్పు చెల్లించే నిమిత్తం చెక్కు ఇచ్చాడు. అది చెల్లకపోవడంతో సం పూర్ణ కోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు.

సెటిల్‌మెంట్ల సీఐని సాగనపండి: రేగా

పినపాక: అక్రమ కేసులు బనాయిస్తూ.. సెటిల్‌మెంట్లు చేస్తున్న ఏడూళ్ల బయ్యారం సీఐ జయపాల్‌రెడ్డిని సాగనంపాలని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగా మాట్లాడారు. టీఆర్ఎస్ కార్యకర్తలా అవతారమెత్తి, కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసి అక్రమ కేసులు నమోదు చేసి కార్యకకర్తలను వేధిస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్‌కు చెందిన వారి ఫిర్యాదులను పక్కన పెట్టి టీఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇస్తూ తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నాడని, దీనికి సంబంధించి తమ వద్ద పూర్తి ఆధారాతు ఉన్నాయని అన్నారు. నలుగురు ఏజెంట్లను నిత్యం దగ్గర పెట్టుకొని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. కోర్టు స్టేలు ఉన్నప్పటికీ భూ వివాదాలు, సివిల్ కేసుల్లో తలదూర్చి సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ లక్షలు దండుకొని బాధితులపై కేసులు బనాయిస్తున్నాడన్నారు. సీఐ బాగోతాన్ని డీఎస్పీ దృష్టికి తీసుకుపోయినా మార్పు రాలేదన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు భద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి నర్సింహారావు, నాయకులు రవిశేఖర్ వర్మ, సత్యనారాయణ, నాగయ్య, బుల్లిరెడ్డి, రామనాథం, మీరా సాహెబ్, తిరుపతయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేగా

వాగులో వాహనం..

దుమ్ముగూడెం: మండలంలోని లచ్చిగూడెం బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వాహనం అతివేగం కారణంగా బ్రిడ్జి రెయిలింగును ఢీకొట్టి వాగులో పడింది. దీంతో ఒడిసా రాష్ట్రం మల్కన్‌గిరికి చెందిన ప్రభాస్, సిద్ధార్థకు చేయి విరగడంతోపాటు ఛాతికి గాయలయ్యాయి. 108 సిబ్బంది రాజేష్, రవీందర్ ప్రాథమిక చికిత్సల అనంతరం క్షతగాత్రులను భద్రాచలం ఏరి యా ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది.



వాగులో పడిన వాహనం

బురదలో బస్సు..

దుమ్ముగూడెం: మండలంలోని పెదనల్లబల్లి-పైడిగూడెం కూడలి వద్ద శనివారం గౌరారానికి వెళ్లే ఆర్టీసీ బస్సు బురదలో దిగబడింది. దీంతో గౌరారం, పెదనల్లబల్లి గ్రామాల నుంచి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారంతా కాలినడకతో పెదనల్లబల్లి ప్రధానరహదారికి చేరుకున్నారు. చివరకు బస్సును బైటకు లాగడంతో భద్రాచలం చేరుకొంది. కాగా పెదనల్లబల్లి-పైడిగూడెం ప్రధానరహదారిపై తీవ్రమైన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



దిగబడిన ఆర్టీసీ బస్సు

ఇదేనా హరిత హారం

చర్ల: హరితహారం అభాసుపాలవుతోంది. కార్యక్రమం సక్రమంగా అమలు అవుతోందా లేదా అని చూడాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో హరిత హారం నీరుగారుతోందన్న విమర్శలు వినిఎస్తున్నాయి. ఇప్పటికే చర్ల మండలంలో హరిత హారం తూతూ మంత్రంగా జరుగుతోందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తాజాగా హరిత హారం కోసం పెంచిన టేకు మొక్కలు కంచె పాలయ్యాయి. సుమారు మూడు వందల టేకు మొక్కలు ఎండిపోయి, విరిగిపోయి దర్శణం ఇస్తున్నాయి. చర్ల మండలం కలివేరు గ్రామంలోని బావి పక్కన ఈ మొక్కలు కనిపించాయి. కాగా ఈ మొక్కలు ఉపాధిహామీ సిబ్బంది అక్కడ పెట్టారా లేక రైతులకు పంపిణీ చేస్తే అక్కడ పెట్టి చేతులు దులుపుకున్నారా అనేది తెలియాల్సి ఉంది. వేల రూపాల ఖర్చు పెట్టి ప్రభుత్వం హరిత హారం కార్యక్రమం నిర్వహిస్తుంటే.. మొక్కలను పర్యవేక్షించాల్సిన అధికారులు ఏమి చేస్తున్నారని మండల వాసులు ప్రశ్నిస్తున్నారు. అనేక చోట్ల నామమాత్రంగా మొక్కలు నాటి.. తరువాత అటువైపు చూడటం లేదన్న ఆరోపణలున్నాయి. మొక్కల రక్షణకు అవసరమైన చర్యలు సైతం తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రిల్స్ ఏర్పాటు చేయకపోవడంతో అనేక చోట్ల మొక్కలు జంతువుల పాలయ్యాయన్న విమర్శలున్నాయి.



కలివేరులో వృథాగా టేకుమొక్కలు

‘వట్టికొండ’ సేవలు మరువలేనివి: ఐద్వా

భద్రాచలంటౌన్: ప్రజా సమస్యల పట్ల ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు చేసిన వట్టికొండ విజయలక్ష్మి సేవలు మరువలేనివని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మర్లపాటి రేణుక అన్నారు. శనివారం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వట్టికొండ విజయలక్ష్మి ఎనిమిదో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు అండగా ఉంటూ ఐద్వాలో విజయలక్ష్మి చురుకుగా పని చేశారన్నారు. ఆమె చూపిన పోరుబాటలో మహిళలు ముందుకు సాగాలన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యు.జ్యోతి, బి.కుసుమ, డి.క్మి, ఎన్.లీలావతి, ఎ.సక్కుబాయి, హైమావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ: యువకుడి దుర్మరణం





ఘటన స్థలంలో శ్రీహరి మృతదేహం, పొదల్లోకి దూసుకెళ్లిన లారీ

అశ్వారావుపేటరూరల్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో జరిగింది. దమ్మపేట మండలంలోని లచ్చాపురం గ్రామానికి చెందిన నాగిరెడ్డి శ్రీహరి(33) ద్విచక్రవాహనంపై జంగారెడ్డిగూడెం వెళ్లాడు. వేరుశనగ విత్తనాలు వలిచే యంత్రాన్ని మాట్లాడుకుని తిరిగి ఇంటికి బయలుదేరాడు.అశ్వారావుపేట-జంగారెడ్డిగూడెం రహదారి గోతులమయంగా మారటంతో, పాపిడిగూడెం మీదుగా అశ్వారావుపేట వైపుకు వస్తున్నాడు. ఇదే తరుణంలో పామాయిల్ గింజలతో అశ్వారావుపేట నుంచి జంగారెడ్డిగూడెం వైపుకు వెళుతున్న లారీ మూలమలుపు వద్ద వేగంగా వచ్చి శ్రీహరి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ సురేశ్, ఏఎస్‌ఐ శంకరరావు సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు. లారీ డ్రైవర్ ఖాసీంపై కేసు నమోదు చేశారు.

వరకట్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- దర్యాప్తు సునిశితంగా చేపట్టాలి
- బాధితులకు సత్వర న్యాయం అందించాలి
- ఖమ్మం సీపీ తఫ్సీర్ ఇక్బాల్



మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మంక్రైం: వరకట్నకేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పేర్కొన్నారు. బాధితులకు సమగ్ర న్యాయం దక్కాలంటే కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ఎటువంటి లోపాలు లేకుండా దృష్టి పెట్టాలన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పోలీస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌కు రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని జరిగిన ఈ కార్యక్రమంలో తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. సెక్షన్498(ఏ) ఐపీసీ అండ్ డీవీ యాక్ట్ ఇమోరల్ ట్రాఫిక్ (ప్రివేన్షన్) యాక్టులు సెక్షన్లపై అవగాహన, తాజాతీర్పుల విచారణలో జాగ్రత్తలపై ఈ సమావేశం నిర్వహించారు. వరకట్న వేధింపులతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేసుల నమోదులో చార్జిషీటు విషయంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఏపీపీ శ్రీవాణి మాట్లాడుతూ.. వరకట్న కేసు నమోదు సెక్షన్లు, తదితర విచారణ మూలాలు తెలుసుకుంటే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐలు తిరుపతిరెడ్డి, వెంకన్న బాబు, ఆంజనేయులు, ఏపీపీలు సంతోష్, పుష్పలత, నర్సయ్య, నాగలక్ష్మి, అశోక్ కుమార్, ప్రేమలత, శ్రీనివాసరావు, జగన్ మోహన్‌రావు సుధాకర్‌రావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఠాణాల్లో సెటిల్మెంట్లు

- కోర్టు మెట్లెక్కుతున్న బాధితులు
- ఖమ్మం జిల్లాలో ఇద్దరు హెచ్‌ఎస్‌వోలపై చర్యలకు హైకోర్టు ఆదేశం

ఖమ్మం క్రైం: కొన్ని ఠాణాలు సెటిల్మెట్లకు అడ్డాలుగా మారుతున్నాయి. రాజకీయ నేతలకు, బడాబాబులకు కొందరు పోలీసులు వత్తాసు పలుకుతుండటంతో బలహీనులు కోర్టును ఆశ్రయిస్తున్నారు. రియల్ఎస్టేట్ వ్యవహారాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక సంబంధ కేసుల్లో వారు పారదర్శకంగా వ్యవహరించటం లేదన్న ఆరోపణలున్నాయి. రియల్టర్లు, బిల్డర్లు, తదితర బడా బాబులకు అనుకూలంగా కేసులను మార్చేందుకు అంతంత మాత్రపు సెక్షన్లు, విధించటం చేస్తున్నారు. చాలా సందర్భాల్లో ఫిర్యాదు దారులతో రాజీ కుదుర్చిన సంఘటనలు గతంలోచాలా ఉన్నాయి.. ఖమ్మం నగరానికి చెందిన ఇద్దరు ఎస్ హెచ్‌వోలపై(స్టేషన్ హౌస్ఆఫీసర్) చర్య తీసుకోవాలని సూచిస్తూ హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. పోలీసులు తనకు న్యాయం చేయటం లేదని, ఫిర్యాదును సమగ్రంగా నమోదు చేయకుండా ఎదుటి పక్షానికి సహకరిస్తున్నారని ఓ మహిళ కోర్టులో పిల్ దాఖలు చేశారు. స్పందించిన న్యాయ స్థానం సమగ్ర విచారణ జరపాల్సిందిగా పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ విషయమై స్పందించిన ఎస్ఎహెచ్‌వోలు మహిళ ఫిర్యాదులో తాము పారదర్శకం గానే వ్యవహరించామని, తగిన విధంగా కేసులు నమోదు చేశామని వివరణ ఇచ్చారు.. ఈ ఘటనలో నిజా నిజాల మాట ఎలా ఉన్నా.. జిల్లాలో కొన్నిఠాణాల్లో కొందరు పోలీస్ అధికారులు పంచాయతీలు ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి ఘటన జరిగిన సమయంల ఫిర్యాదులను స్వీకరించి వాటిపై సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉండగా ఆయా సందర్భాల్లో వ్యక్తులను బట్టి పోలీస్ అధికారుల స్పందన ఉంటోం దన్న ఆరోపణలున్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయక పోవటం, చాలా సందర్భాల్లో ఇరుపక్షాలకు రాజీ చేయటం చేస్తున్నారు. ప్రైవేటు పంచా యతీలకు రాజకీయ పార్టీల కార్యాల యాలు వేదికగా మారుతుండగా ఇందుకు సంబంధించిన సెటిల్మెంట్లను ఆయా పోలీస్ స్టేషన్లలో నిర్వహిస్తున్నారన్న ఆరోపణ లు న్నాయి. చాలా ఘటనలు ఫిర్యాదు చేసినా కేసులుగా నమోదు కావటం లేదు. స్థానిక పోలీసులతో తమకు గల సంబంధాలతో ఫిర్యాదులను కేసులుగా మారకుండా చూస్తున్నారు. లేదా నామ మాత్రపు సెక్షన్లతో సరిపుచ్చేలా చక్రం తిప్పుతున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాలు బుట్టదాఖలు

ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని క్షేత్రస్థాయి దర్యాప్తు జరిపి కేసులు నమోదు చేయాలని జిల్లా పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ప్రజా దివస్‌లో పోలీస్ అధికారులకు పదేపదే ఆదేశిస్తున్నారు. అయినప్పటికీ కొన్ని ఠాణాల్లో కొందరు పోలీసులు పారదర్శకంగా వ్యవహరించటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.. ప్రజాప్రతినిధులు, తదితర పైరవీలకు తలొగ్గి వ్యవహరిస్తున్నారనేది కాదనలేని నిజం. ఫలితంగా బాధితులు న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య



నవీన్ (ఫైల్)

ములకలపల్లి: ద్విచక్ర వాహన వాయిదా కట్టలేదనే మనస్థాపంతో ఓయువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ములకలపల్లి మండల పరిధి లోని జగన్నాథపురం పంచాయతీ చింతపేట గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన సున్నం రాజులు, చలమమ్మకు నలుగురు సంతానం. అందులో నవీన్(20) చివరివాడు. వ్యవసాయ కూలీగా పనులు చేస్తున్నాడు. ఇటీవల ద్విచక్ర వాహనాన్ని ఫైనాన్స్‌లో తీసుకున్నాడు. కిస్తీలు చెల్లించక పోవడంతో ఫైనాన్స్ వారు నిలదీశారు. మనస్తాపానికి గురైన నవీన్ శుక్రవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం పాల్వంచ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై రవీందర్ కేసు నమోదు చేశారు.

నాణ్యతలేని స్వీట్లు, కారా స్వాధీనం

ఖమ్మం క్రైం: ఖానాపురం హవేలీలోని ఒకబేకరిలో టాస్క్‌ఫోర్స్ సీఐ ఆంజ నేయులు శనివారం తనిఖీలు నిర్వహించారు. తయారు చేస్తున్న నాణ్యతలేని బూందీ, లడ్డూ, తదితర కారాను స్వాధీనం చేసుకున్నారు. బేకరీని సీజ్ చేశారు.ఎటువంటి అనుమతులు లేకపోవటం, ఆహార పదార్థాల్లో నాణ్యత లేకపోవటాన్ని గమనించారు.



స్వాధీనం చేసుకున్న ఆహారపదార్థాలు

ఎంఆర్ వ్యాక్సిన్ వికటించి ఆసుపత్రిపాలు

జూలూరుపాడు: మిజిల్స్ రుబిల్లా వ్యాక్సిన్ వికటించి కస్తూర్బా బాలిక పాఠశాల విద్యార్థిని ఆసుపత్రి పాలైంది. ఈ సంఘటన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో జరిగింది. జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది శనివారం పాఠశాలలోని విద్యార్థులకు వ్యాక్సిన్‌ను అందించేందుకు వచ్చారు. 9వతరగతికి చెందిన బాణోత్ భవానికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వైద్యసిబ్బంది వేశారు. వెంటనే బాలికకు కళ్లు తిరగడం, చలితో వణికిపోతు అస్వస్థతకు గురైంది. గమనించిన వైద్యసిబ్బంది ఆమెను ఆర్‌బీఎస్‌కే వాహనంలో పీహెచ్‌సీకి తరలించారు. చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి మెరుగు పడటంతో పాఠశాలకు పంపించినట్లు వైద్యులు శ్రీధర్ తెలిపారు.



చికిత్స పొందుతున్న భవాని

ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జూలూరుపాడు:మండలంలోని కాకర్లలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎస్ఐ ఇల్లా రాజేష్ స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వర్లు ఆటోలో ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యంతో చంద్రుగొండ మండలం గానుగపాడు వైపు వెళ్తున్నాడు. కాకర్లలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎస్ఐ ఆటోను తనిఖీచేశారు. 18బస్తాల్లో ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. ఆటోను సీజ్ చేశారు. కేసు నమోదు చేశారు.

ఇసుక అక్రమ రవాణాతో ప్రమాదాలు

- ప్రశ్నించిన వారిపై దాడులు
- పట్టించుకోని అధికారులు





ట్రాక్టర్, లారీ ఢీకొన్న దృశ్యం (ఫైల్) గాయపడిన రాంరెడ్డి

అశ్వాపురం: మండలంలో ఇసుక అక్రమ రవాణా ప్రమాదాలు, వివాదాలకు దారి తీస్తోంది. రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంతో ఒక్కసారి ఘర్షణలకు వేదిక అవుతోంది. దీనికి రెండు రోజుల క్రితం మండల పరిధిలోని మొండికుంటలో జరిగిన రోడ్డు ప్రమాదం, తుమ్మల చెరువు ఆయకట్టు కమిటీ ఛైర్మన్ తుక్కని రాంరెడ్డిపై పోలీసులు చేయి చేసుకోవడం ఇందుకు నిదర్శనం. మండలంలో గొల్లగూడెం, అశ్వాపురం, మొండికుంట గ్రామాలకు చెందిన కొందరు ట్రాక్టరు యజమానులు గతంలో నిల్వ చేసిన ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. సోమవారం రాత్రి మొండికుంట ప్రధాన సెంటర్లో ఇసుక లోడుతో వెళ్తున్న, గొల్లగూడేనికి చెందిన ట్రాక్టర్‌ను టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాక్టరు తునాతునకలైంది. సంఘటనా సమయంలో ఎవ్వరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా తుమ్మల చెరువు ఆయకట్టు కమిటీ ఛైర్మన్ తుక్కాని రాంరెడ్డి సంఘటనా స్థలంలో ఉన్న పోలీసులను అసలు ఇసుక ఎక్కడి నుంచి వస్తుందో, ఎవరు తరలిస్తున్నారో తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులకు ఆయనకు తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఆయనపై చేయి చేసుకున్నారు. దీనిపై అర్ధరాత్రి వరకు పోలీసు స్టేషన్‌లో హైడ్రామా నడిచినట్లు సమాచారం. సమస్య జఠిలంగా మారడంతో ఒక ముఖ్య ప్రజాప్రతినిధి జోక్యం చేసుకొని సర్ధిచెప్పడంతో ఇరువర్గాలు రాజీకి వచ్చినట్లు తెలిసింది. అయితే ఇటువంటి సంఘటనలు గతంలో జరిగినా పోలీసులు పట్టించుకోకపోవడంతో ఇసుక అక్రమ రనవాణా జరుగుతోందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.





మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.





సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.





తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.





ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.





కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	06

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	14
వందగదుల సదనం	62	38
శ్రీరామ సదనం	18	08
టీటీడీ సదనం	26	19
సౌమిత్రి సదనం	30	15



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రామారావు



ఏన్కూరు: ఏన్కూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పొట్టా రామారావు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. రామారావు 2011లో మధిర డివిజన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా, 2012లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా, 2014లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు పొందారు. సైన్స్ ప్రయోగాల్లో దిట్ట అయిన రామారావు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో కూడా సైన్స్ ప్రయోగాలు నిర్వహించి అనేకమంది ప్రముఖుల నుంచి అవార్డులు పొందారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పలువురు అధికారులు, మంత్రుల నుంచి రామారావు అవార్డులతోపాటు ప్రశంసాపత్రాలు కూడా అందుకున్నారు. విద్యార్థులను సైన్స్ ప్రయోగాల్లో తీర్చిదిద్దారు. ఈయన చేసిన ప్రయోగాలు సైతం ఢిల్లీలో కూడా ప్రదర్శించారు. జపాన్‌లో సైతం సైన్స్‌ప్రయోగాలను ప్రదర్శించి ప్రశంసలుపొందారు. జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రామారావును ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. సెప్టెంబర్ ఐదున రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు తీసుకోనున్నారు.



ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	24	28
కొత్తగూడెం	24	28

సింగరేణి వార్షిక టర్నోవర్ రూ.17,853 కోట్లు

నికర లాభాలు రూ. 395.38కోట్లు ● మూడు కొత్తగనులకు ఆర్థిక అనుమతులు ● వార్షిక లెక్కలకు బోర్డు ఆమోదం

ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం: సింగరేణి సంస్థ 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.17,853 కోట్ల మొత్తం టర్నోవర్‌తో రూ.395.38కోట్ల నికరలాభాలను ఆర్జించింది. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం జరిగిన 541వ బోర్డు సమావేశంలో సింగరేణి సీఎండీ శ్రీధర్ వెల్లడించారు. సింగరేణి సంస్థ గడిచిన ఆర్థిక సంవత్సరం (2016-17)లో మొత్తం టర్నోవర్ రూ. 17,853 కోట్లు కాగా నికర టర్నోవర్ రూ.13,981కోట్లుగా నమోదైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ ట్యాక్సుల కింద కంపెనీ రూ.6,056కోట్లను చెల్లించింది. దీనిలో కేంద్ర ప్రభుత్వానికి రూ. 2,888కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.3,168కోట్లను చెల్లించింది. టాక్సుల చెల్లింపు అనంతరం నికర లాభాలు రూ.395.38కోట్లుగా కంపెనీ ప్రకటించింది. అలాగే సింగరేణి సంస్థ 2016-17 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి కింద రూ. 30కోట్లు వెచ్చించిన అంశంపై బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు సమావేశంలో పలు కొత్త గనుల కోసం సంబంధించి ఆర్థిక అంచనాలకు ఆమోదం తెలిపారు. ఇందిరాంఖని ఓసీ గని (శ్రీరాంపూర్), కేటీకేఓసీ -2 (భూపాలపల్లి), శాంతిఖని లాంగ్‌వాల్ (మందమర్రి)లకు సవరించబడిన బడ్జెట్‌కు బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశానికి సింగరే ణి సీఅండ్ఎండి ఎన్. శ్రీధర్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ కార్యదర్శి అజయ్‌మిశ్రా, కేంద్ర బొగ్గుశాఖ డైరెక్టర్ జేఎన్. బింద్రా, సింగరేణి డైరెక్టర్లు బి. భాస్కర్‌రావు డైరెక్టర్ (పీఅండ్‌పీ), ఎస్. చంద్రశేఖర్ డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎస్. శంకర్ డైరెక్టర్ (ఇఅండ్ఎం), కంపెనీ కార్యదర్శి జి. శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

దుష్ప్రచారం మానండి..!

సమైక్యాంధ్రలో సన్నబియ్యం ఎప్పుడైనా ఇచ్చారా!

బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీ ప్రసాదరావు

భద్రాచలం: 'ఉమ్మడిరాష్ట్రంలో సన్నబియ్యం ఎప్పుడైనా ఇచ్చారా?.... డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో విజన్ ఇప్పటికే ప్రారంభమైంది... భక్తరామదాసు ప్రాజెక్టు 11నెలల్లో పూర్తి చేసుకున్నాం.. ఏంపీకారు అన్నదానికి ఇవే సమాధానాలు' అని బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ జి. దేవీ ప్రసాదరావు అన్నారు. భద్రాచలంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులను కించపరచడం భావ్యం కాదని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు సరైన రీతిలో సేవలందించ నప్పుడు రాజ్యాంగ బద్దంగా అడగడంలో తప్పు లేదన్నారు. మూడేళ్లుగా తెలంగాణలో ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుండగా అసలు ఏమీ అభివృద్ధి జరగలేదంటూ దుష్ప్రచారం చేయడం కోదండరాంకు తగదని ఈ ప్రచారాన్ని ఆయన మానాలని హితవు పలికారు. జరుగుతున్న అభివృద్ధిని కనులార చూడాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విషయాల్లో సవతితల్లి ప్రేమ చూపుతోందని ఆయన ఆరోపించారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం స్వపరిపాలనతో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఈ క్రమంలో తమ ప్రభుత్వానికి మరింత బలాన్ని చేకూర్చాలని రామయ్యను వేడుకునట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పోలవరం ముంపు మండలాలను ఆర్డినెన్స్ ద్వారా ఏపీలో కలిపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పోలవరం ముంపు మండలాల వాసులు వీరోచిత పోరాటాన్ని చేసారని ఆయన గుర్తు చేశారు. భద్రాద్రి రామయ్యను కాపాడుకోవాలనే బాధ్యతతో తెలంగాణ ఉద్యమంలో తెలంగాణవాదులు పోరాడారన్నారు. భద్రాద్రిని అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కారం రవీందర్‌రెడ్డి, ఎం.రాజేందర్ ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామయ్య, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి డెక్కా నర్సింహారావు, కోశాధికారి బాలకృష్ణ, ఎక్కిరాల శ్రీనివాసరావు, నాగభూషణం, ఆంజనేయులు, లింగమూర్తి, విజయ్, జ్యోతి, అరుణ, అపర్ణ పాల్గొన్నారు.

రామయ్యను దర్శించిన బేవరేజెస్ ఛైర్మన్

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ ఛైర్మన్ జి.దేవీ ప్రసాదరావు దర్శించుకున్నారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన ఆయనకు దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అదేవిధంగా రామలయాన్ని ఆదాయపన్ను శాఖ అప్పిలేట్ ట్రిబ్యూనల్ అథారిటీ సభ్యులు ఇంటూరి రామారావు సైతం కుటుంబ సమేతంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు.



మాట్లాడుతున్న బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



జవాబులు


చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత
3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT
3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



వేజ్‌బోర్డ్‌పై ఎడతెగని చర్చలు

మినిమం గ్యారంటీ బెన్‌ఫిట్‌పై ఏకాభిప్రాయం
కోల్‌ఫీల్డ్ అలవెన్సులపై యాజమాన్యాలు యూటర్న్
కార్మిక సంఘాల గుస్సా

ఇల్లెందు : బొగ్గుగని కార్మికుల 10వ వేజ్‌బోర్డ్‌పై చర్చలు ఉత్కంఠభరితంగా జరుగుతున్నాయి. రాంచిలో తొలుత ఈ నెల 17, 18 తేదీల్లోని జేబీసీసీఐ సమావేశాలు జరగాల్సి ఉండగా, 19వ తేదీన కూడా చర్చలు కొనసాగడం గమనార్హం. శనివారం సాయంత్రం వరకు మినిమం గ్యారంటీ బెన్‌ఫిట్‌పై బొగ్గుగనుల యాజమాన్యాలు, జాతీయకార్మిక సంఘాల నడుమ ఏకాభిప్రాయం కుదిరింది. 9వ వేజ్‌బోర్డ్‌లో రూ. 3,509గా ఉన్న మినిమం గ్యారంటీ బెన్‌ఫిట్‌ను 10వ వేజ్‌బోర్డ్‌లో రూ. 5,148గా పెంచేందుకు, అలవెన్స్‌లు అలాగే కొనసాగించేందుకు ఏకాభిప్రాయం నెలకొంది. వేజ్‌బోర్డ్ చర్చలు శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగడమే గాక శనివారం ఉదయం జరిగాయి. బొగ్గుగనుల యాజమాన్యాలు కేవలం 14శాతం పెంపుదలకే మొగ్గుచూపగా కార్మిక సంఘాలు 29శాతం పెంపుదలకు పట్టుబట్టాయి. కార్మికుల ప్రయోజనాలు కాలరాస్తే సహించబోమని కార్మిక సంఘాలు తీవ్ర స్థాయిలో హెచ్చరించాయి. ఫలితంగా శుక్రవారం అర్ధరాత్రివరకు కొనసాగిన చర్చలను శనివారం కూడా కొనసాగించాలని నిర్ణయించారు. శనివారం ఉదయం నుంచి జరిగిన చర్చల్లో సైతం యాజమాన్యాలు కొంత మొండిగా వ్యవహరించినప్పటికీ కార్మిక సంఘాలు మెట్టు దిగకపోవడంతో మినిమం గ్యారంటీ బెన్‌ఫిట్‌పై సుదర్ఘీరంగా చర్చించారు. వేతనం కనీస పెరుగుదల రూ.5,148గా ఆమోదం కుదిరింది. అదే విధంగా అలవెన్స్‌లు యధాతధంగా కొనసాగించేందుకు యాజమాన్యాలు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. శనివారం రాత్రి వరకు 10వ వేజ్‌బోర్డ్ కీలకాంశాలు కొలిక్కి రావచచ్చున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

24కు వాయిదా

సాయంత్రం దాకా చర్చల్లో పురోగతి ఉండగా.. కోల్‌ఫీల్డ్ అలెవెన్సులను నాలుగు శాతం ఇవ్వాలని కార్మిక సంఘాలు పట్టుపట్టాయి. దీనికి యాజమాన్యాలు నిరాకరించాయి. కార్మిక సంఘాలు కచ్చితంగా ఇవ్వాలని పట్టుబట్టాయి. యాజమన్యాలు మొదట్నుంచి రాత్రి నుంచి సానుకూలంగా ఉన్నాయి. చివరి నిమిషంలో యాజమాన్యాలు యూటర్న్ తీసుకోవడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. దీంతో 24కు చర్చలను వాయిదా వేశారు. ఈసారి ఢిల్లీలో నిర్వహించాలని నిర్ణయించాయి.

ఇవ్వాల్సిందే: సీతారామయ్య.

దీనిపై 'ఆంధ్రజ్యోతి'తో ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి(సింగరేణి విభాగం) ఫోన్‌లో మాట్లాడుతూ యాజమాన్యాలు చివరి నిమిషంలో చర్చల్లో ప్రతిష్ఠంబన ఏర్పడింది. యాజమాన్యాలు మొదట్నుంచి నాలుగు శాతం ఇస్తామని చెప్పాయి. కానీ అనుకోకుండా మాట మార్చాయి. దీంతో మేం ఒప్పుకోలేదు. ఆరునూరైనా నాలుగు శాతం అలవెన్సులు ఇవ్వాల్సిందే. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తాం. కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తెస్తాం.

గిరివిద్యార్థుల కష్టాలకు చెక్!

- **ఆశ్రమ పాఠశాలలుగా వసతిగృహాలు**
- **18చోట్ల హాస్టళ్ల మార్పునకు గిరిజన సంక్షేమశాఖ ఆదేశాలు**

అశ్వారావుపేట: గిరిజన సంక్షేమశాఖ భద్రాచలం ఐటీడీఏ పరిధిలో 40వరకు ఆశ్రమ పాఠశాలలు, 24 వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో నాలుగేళ్ల క్రితమే ఆరు వసతిగృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్పు చేశారు. మిగిలిన 18 బాలుర, బాలికల వసతిగృహాలు చాలాచోట్ల ఇబ్బందుల మధ్యనే నడుస్తున్నాయి. ఈతరుణంలో వసతిగృహాలను పూర్తిగా ఆశ్రమ పాఠశాలలుగా మార్పు చేయాలని నిర్ణయించారు. కొత్త విధానం అమల్లోకి వస్తే జిల్లాలో ఆశ్రమ పాఠశాలల సంఖ్య 64కు పెరగనుంది. ప్రస్తుతం ఆశ్రమాలు,వసతిగృహాల్లో దాదాపు 19వేలమంది వరకు విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. నూతనంగా ప్రస్తుతం వసతిగృహాల్లో ప్రస్తుతం మూడు నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారు. ఆయా వసతిగృహాల్లో ఈఏడాది ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి మూడు నుంచి ఐదో తరగతి వరకు విద్యను బోధిస్తారు. మిగిలిన విద్యార్థులను సమీపంలోని పాఠశాలకు పంపుతారు. ఇక 1, 2 తరగతులకు చెందిన విద్యార్థులు ఎవరైనా వస్తే వారిని డేస్కాలర్స్‌గా గుర్తించి విద్యను అందిస్తారు.

నేడు 93 మంది ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ కౌన్సెలింగ్

నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పద్ధతిపై పంపనున్నారు. దీనికి సంబందించిన జీవోనెంబర్: 17ను గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు విడుదల చేశారు. ప్రస్తుతం ఐటీడీఏ పరిధిలో 219 గిరిజన ప్రాథమిక పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలల్లో చాలాచోట్ల విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. విద్యార్థుల సంఖ్యకు, ఉపాధ్యాయులకు తేడా ఉండటంతో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను ఈ విద్యాసంవత్సరానికి డిప్యూటేషన్‌పై ఆశ్రమాలకు పంపనున్నారు. జిల్లాలో 99 గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో 107మంది అదనపు ఉపాధ్యాయులు ఉన్నట్లుగా గుర్తించారు. వీరిలో దాదాపు 14 మంది వరకు ఎస్‌సీఆర్‌పీలుగా పనిచేస్తున్నారు. మిగిలిన 93మంది ఉపాధ్యాయులకు ఆదివారం ఉదయం 10గంటల నుంచి భద్రాచలం ఐటీడీఏలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. నూతనంగా ఏర్పాటు చేసే ఆశ్రమాలలోనే కాకుండా విద్యార్థులు ఎక్కువగా ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులనుసర్దుబాటు చేయనున్నారు.

వారంలోపే ఆశ్రమాలు ప్రారంభం

ఉపాధ్యాయుల సర్దుబాటు, వారంతా విధుల్లో చేరటం, ఇతర సౌకర్యాల కల్పన అనంతరం నూతనంగా ఏర్పాటుకానున్న ఆశ్రమ పాఠశాలలను వారంలోపే ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో వీటిని ప్రారంభించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు.

తీరనున్న ఇబ్బందులు

జిల్లాలో చాలాచోట్ల వసతిగృహాలు పాఠశాలలకు దూరంగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా ఏటా గిరిజన వసతిగృహాల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుంది. కొన్నిచోట్ల 100సీట్లు ఉంటే కనీసం పాతిక మంది కూడా ఉండటం లేదు. ఈనేపథ్యంలో వసతిగృహాలను ఆశ్రమాలుగా మార్పు చేస్తే సకల సౌకర్యాలు కలగటంతో పాటు విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే ఈప్రక్రియ పూర్తయి సత్ఫలితాలు వస్తున్నాయి.

వసతిగృహాలుగా...

జిల్లాలో అశ్వారావుపేట, దమ్మపేట, రామవరం, ఇల్లెందు, పాల్వంచ, చర్ల, బూర్గంపాడు ములకలపల్లి, దుమ్ముగూడెం, మణుగూరు, అన్నపురెడ్డిపల్లి, గుండాలలోని గిరిజన బాలుర వసతిగృహాలు, చంద్రుగొండ, కొత్తగూడెం, ఇల్లందు, పాల్వంచ, గుండాల, చర్లలోని గిరిజన బాలికల వసతిగృహాలు వారంలో ఆశ్రమ పాఠశాలలుగా మారనున్నాయి.

వెంటనే ప్రారంభానికి చర్యలు

- **రామ్మూరి గిరిజన సంక్షేమశాఖ డీడీ**



వసతిగృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. ఉపాధ్యాయులకు ఆదివారం ఆప్షన్ ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి రెండు రోజుల్లో పోస్టింగ్ ఇస్తాం. ఆవెంటనే ఆశ్రమ పాఠశాలలను ప్రారంభిస్తాం. విద్యార్థులకు అన్ని విధాలుగా సదుపాయాలు కల్పిస్తాం.

పత్తికి గులాబీ ముప్పు!

- **రాలుతున్న పూత,కాత**
- **డ్రైస్పెల్‌తో ఉధృతంగా పురుగువ్యాప్తి**
- **వ్యవసాయ శాఖ ఆందోళన**

ఆంధ్రజ్యోతి కొత్తగూడెం/చంద్రుగొండ: ఈఏడు జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగయ్యింది. ప్రస్తుతం పంట పూత,కాత దశలో ఉంది. ఇంత వరకూ బాగానే ఉన్నా.. పత్తి పంటను గులాబీ పురుగు పీడిస్తోంది. ఇది ఎవరో చెప్పింది కాదు. సాక్షాత్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. నల్లగొండ, వరంగల్ జిల్లాలు మినహాయిస్తే మిగతా ప్రాంతాల్లో పురుగు వ్యాప్తి ఉన్నదని ఆశాఖాధికారులు చెప్పడం పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. యుద్ధప్రాతిపదికన లింగాకర్షక బుట్టలు, బెండ, తుత్తురు బెండ విత్తనాలు పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు.

పంట చివరి దశలో

మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో పత్తి ఎక్కువగా సాగవుతుంది. దేశంలో ఉత్పత్తయ్యే పత్తిలో అక్కడే 20 శాతం పండుతుంది. ఈక్రమంలో అక్కడ చేలకు గులాబీ పురుగు సోకింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అక్కడ ఏకంగా అత్యాయిక పరిస్థితిని ప్రకటించారు. నిరుడు వరంగల్, కరీంగనగర్ ప్రాంతాల్లో గులాబీ రంగు పురుగు పత్తి చేలను ఆశించింది. తీవ్రంగా నష్టపరిచింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చేలకు పంట మధ్య దశలో ఆశించింది. దీని ప్రభావం వల్ల దిగుబడులు ఆమాంతం పడిపోయాయి. ఫలితంగా రైతులు దిగాలు పడ్డారు. గులాబీ రంగు పురుగు ఒక్కసారి సోకితే అంత సులువుగా నివారించే పరిస్థితి ఉండదు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి, చంద్రుగొండ, ములకలపల్లి, ఇల్లెందు, జూలూరుపాడులో పురుగు ఉనికిని వ్యవసాయాధికారులు గుర్తించారు. ఈప్రాంతాల్లో పత్తి చేలన్నీ నాశనమయ్యాయి. దిగుబడి అమాంతం పడిపోయింది. ధరబాగుంది కాబట్టి రైతులకు నష్టం వాటిల్లలేదు. లేకుంటే అప్పులపాలయ్యేవారే.

ఇలా ఆశిస్తుంది

పత్తి ఆకులు, లేత కొమ్మలు, పూలపై తల్లి పురుగు 200 నుంచి 500 వరకు గుడ్లను పెడుతుంది. గుడ్ల నుంచి ఏర్పడిన పురుగులు నేరుగా పువ్వులోకి వెళ్తాయి. అందులోని పదార్థాన్ని తింటాయి. ఫలితంగా పూలు గుడ్డిగా మారతాయి. కాయలకు రంధ్రాలు చేసి అందులోని పదార్థాన్ని తింటాయి. కొన్ని రోజులకు ఆ రంధ్రం పూడిపోతుంది. పురుగుమాత్రం అందులోనే ఉంటుంది. పురుగు వల్ల దూది నల్లగా మారుతుంది. దూదిలోని గింజలను కూడా తింటుంది. ఫలితంగా దూది బరువు తగ్గుతుంది. పత్తి కూడా నల్లగా ఉండటంతో మార్కెట్‌లో అనుకున్నంత ధర రాదు. పురుగు పూత, కాతలో ఉండటం వల్ల పత్తి కాయలను పగిలిన తర్వాతే గుర్తించేందుకు అవకాశం ఉంటుంది. అప్పుడు గమనించినా పురుగు నివారణకు చేసేదేం ఉండదు.

డ్రైస్పెల్‌తో..

జూన్‌లో కురిసిన వర్షాలకు రైతులు పత్తిని భారీగా సాగు చేశారు. అనంతరం జూలైలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో గులాబీ పురుగు వ్యాప్తి చెందిందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా జూలూరుపాడు, చంద్రుగొండ, ములకలపల్లి, అశ్వారావుపేట, ఇల్లెందు, పాల్వంచ, మణుగూరు, గుండాల, ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో పురుగు వ్యాప్తి ఎక్కువగా ఉంది. శక్తివంతమైన మందులు వాడినా పురుగులు చనిపోవడంతో లేదని రైతులు చెబుతున్నారు.

శాస్త్రవేత్తల ఆందోళన

పత్తిలో బీటీ(బాసిల్లస్ తురుంజెనిసిస్) పరిజ్ఞానం రాకముందు వివిధ రకాలు కాయ, కాండం తొలుచు పురుగులు ఆశించి నష్టపరిచేవి. 2002 పత్తిలో బీటీ పరిజ్ఞానం వచ్చాక వీటి ఉధృతి తగ్గింది. రైతులకు ఉపశమనం కలిగింది. గతేడాది గులాబీరంగు పురుగులు ఆశించడం రైతులను కలవరానికి గురి చేసింది. వాస్తవానికి బీటీ పత్తికి గులాబీ పురుగులు ఆశించకూడదు. అయినా ఈ పరంపర కొనసాగుతుండటంతో శాస్త్రవేత్తలను ఆలోచనలో పడేసింది.

ఇలా నివారించాలి

- పురుగు గుడ్లు, చిన్న లార్వా దశలో ఉన్నప్పుడు క్లోరిఫైరిపాస్ 25ఎం.ఎల్ లేదా థయోడికార్బ్ 1.5 గ్రాములు లేదా ప్రొఫెనోపాస్ 2 ఎం.ఎల్ మందులను లీటర్ నీటిలో కలిపి పంట విస్తీర్ణం ఆధారంగా వారంలో రెండు లేదా మూడు సార్లు పిచికారీ చేయాలి.
- పురుగు ఉధృతి ఎక్కువై కాయలను నష్టపరిస్తే క్వినాల్‌ఫాస్ రెండు ఎం.ఎల్ లేదా ఇమామెక్టిన్ బెంజోమెటా 0.5 గ్రాములు లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా క్లోరాంత్రినిలిపోల్ 0.3 కలిపి వారానికి రెండు లేదా మూడు మార్లు మందు పిచికారీ చేయాలి.
- పంట చివరిదశలో అవసరం ఆధారంగా సింథటిక్ పెరిత్రాయిడ్ మందులైన సైపర్‌మిత్రిన్ 25శాతం ఈసీ 1ఎంఎల్ లేదా లిమ్డాసిహాలోత్రిన్ కలిపి పిచికారీ చేయాలి. పెరిత్రాయిడ్ మందులు అధికంగా వాడితే రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువయ్యే ప్రమాదముంది.
- పంటకాలాన్ని పొడగించకుండా 180 నుంచి 200 రోజల వరకు పూర్తి చేయాలి. పంటను పూర్తి చేసి అవశేషాలను తొలగించాలి. ఏటా పంటమార్పిడి విధానాన్ని పాటించాలి. ఫలితంగా బంగారుపురుగు సోకే అవకాశం ఉండదు. గతపంట తాలుకూ అవశేషాలను పూర్తిగా తొలగించాలి.



చంద్రుగొండలో పత్తి పంటకు ఆశించిన గులాబీ పురుగును పరిశీలిస్తున్న అధికారులు

లింగాకర్షక బుట్టలు పెట్టాలి: కొత్తగూడెం ఏడీఏ కరుణశ్రీ



పూత దశకు ముందే ఎకరానికి ఎకరానికి నాలుగు లింగాకర్షక బుట్టలు ఏర్పాటుచేసి నిఘా పెట్టాలి. మూడు రోజులపాటు ఒక్కోబుట్టలో ఎనిమిది పురుగులు పడితే గులాబీ రంగు పత్తి పంటను ఆకర్శించినట్లవుతుంది. వర్షాకాలంలో రైతులు పత్తి చేలల్లో నీటిని నిల్వ ఉంచకుండా కాల్వలు తీసి నీటిని బయటికి పంపించాలి. నీరునిల్వ ఉండటం వల్ల పత్తి మొక్క ఎరుపురంగు వచ్చే అవకాశ ముంది. రైతులు జాగ్రత్తలు పాటించాలి.

హలో..సింగరేణి

సీఎండీ ఆఫీస్, హైదరాబాద్ 040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం 08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ 08744-243021
డైరెక్టర్ ఆపరేషన్స్ 08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్ 08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం 08744-245005
డైరెక్టర్ పీపీ 08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్ 08744-245967

కిరండోల్ రైల్వేలైన్‌కు మార్గం సుగమమేనా?

- 180 కిలోమీటర్ల ప్రతిపాదనల కోసం సర్వే
- కేంద్రం ప్రభుత్వం సానుకూలం
- డిసెంబర్‌లోపు పూర్తి చేయాలని లక్ష్యం
- వచ్చే రైల్వేబడ్జెట్‌లో నిధుల కేటాయింపు?

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: బొగ్గు, సరుకు రవాణా కోసం కొత్తగూడెం నుంచి ఛత్తీస్‌గఢ్ లోని కిరండోల్ వరకు 180 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణం చేపట్టబోయే రైల్వేలైన్‌కు మార్గం సుగమం కాబోతోంది. ఈ మేరకు ఈ ఏడాది డిసెంబర్ కల్లా సర్వే పనులు పూర్తి చేసి రైల్వేబోర్డుకు నివేదికను అందచేసేందుకు రైల్వేశాఖ ప్రణాళికలు రూపొందించింది. వచ్చే ఏడాది పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో నిధులు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశాలున్నట్టు సమాచారం. యుద్ధ ప్రాతిపదికన ఈ ఏడాది డిసెంబర్ కల్లా సర్వే పనులు పూర్తి చేయాలని రైల్వేశాఖ సిద్ధమవుతోంది. బొగ్గు సహా అపారమైన ఖనిజ సంపద జిల్లాలో ఉంది. మొండికుంట గ్రామీణ సమీపంలోని హెవీవాటర్ ప్రాజెక్టు న్యూక్లియర్ రియాక్టర్లకు సంబంధించిన కర్మాగారం ఉండటంతో దీనికి సంబంధించిన ముడిపదార్థాల రవాణాకు ఈ లైన్ ఉపయోగపడనుంది. 2015-16 ఆర్థిక సంవత్సరంలోనే ఈ రైల్వేలైన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించింది. బయ్యారం, కడపలో ఉక్కుఫ్యాక్టరీల ఏర్పాటు జరిగితే కొత్తగూడెం నుంచి కిరండోల్ మార్గం మరింత ఉపయోగంగా ఉంటుంది. ఈ సర్వేకు కేంద్ర రైల్వేశాఖకు రూ. 27లక్షలను కేటాయించింది. కిరండోల్ నుంచి వైజాగ్ రైల్వేలైన్‌లో వర్షాలు అధికంగా కురిసినప్పుడు పెద్ద పెద్ద కొండచెరియలు విరిగి పడటంతో రాక పోకలకు అంతరాయం జరుగుతోంది. ప్రస్తుత మార్గానికి అటువంటి అడ్డంకులు లేవు. కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు రైల్వేలైన్ నిర్మాణం చేపట్టేందుకు కూడ కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే సంబంధిత వ్యయం అయ్యే డబ్బును సైతం సింగరేణి భరించేందుకు ముందుకు రావడంతో యుద్ధ ప్రతిపాదికన సర్వేను పూర్తి చేశారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరుకు లైన్ నిర్మాణం జరిగితే కిరండోల్ నుంచి కొత్తగూడెం, కొవ్వూరు మీదుగా వైజాగ్ వరకు రవాణాచేసేందుకు సులభతరమవుతోంది. ఈ నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరిగితే జిల్లాతోపాటుగా ఆంధ్రా ప్రాంతం ఛత్తీస్‌గఢ్ ప్రాంతానికి రైల్వేలైన్ ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ రైల్వేలైన్ సర్వే పూర్తి అనేది ప్రశ్నార్థకం.



భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వేస్టేషన్



సమావేశంలో మాట్లాడుతున్నఎస్వోటు జీఎం

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఎస్వోటు జీఎం నారాయణ

మణుగూరు: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యాకోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలు, యువతులు ఆయా వృత్తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఆర్థిక స్వావలంభన సాధించాలని ఏరియా ఎస్వోటు జీఎం నారాయణ అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన సుమారు 100 మంది మహిళలకు శనివారం పివి కాలనీ-సీఈఆర్ క్లబ్‌లో ఖాదీ గ్రామోద్యోగ్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. శిక్షణ పొందిన మహిళలకు ఖాదీ గ్రామోద్యోగ్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ సర్టిఫికెట్లు స్వయం ఉపాధి పొందేందుకు దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, ఖాద గ్రామోద్యోగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్, ఎస్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ శివకుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

'కొండాపురం సమస్యలు పరిష్కరించాలి'

మణుగూరు: మణుగూరు ఏరియాలోని కొండాపురం భూగర్భ గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హెచ్‌ఎంఎస్ నేత కొడిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండాపురం గనిలో కనీస వసతులు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీరు కూడా లేకపోవడం దారుణమన్నారు. కార్మికులు ఇచ్చే బూట్లు నాణ్యత లేకపోవడంతో 10 రోజులకే పాడవుతున్నాయన్నారు. అలాగే పై క్యాటగిరీల్లో యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ఉద్యోగోన్నతులు ఇవ్వడం లేదన్నారు. అన్ని విభాగాల్లో యాక్టింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఖాళీల భర్తీ ప్రక్రియను నిలిపివేయాలన్నారు. గనిలో అంతర్గత ప్రమోషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. లేని పక్షంలో హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు లాలయ్య, రాంబాబు, అశోక్, ఆదం, నరేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపరితల గనుల్లోకి

వరద నీరు

- స్తంభించిన ఉత్పత్తి
- కదలని లారీలు
- కోట్లలో నష్టం

మణుగూరు: రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వానకు సింగరేణి ఉపరితలగనుల్లోకి వరద నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. శనివారం ఏరియాలో ఐదు సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. పీకే ఓసీ-2, ఓసీ-4, గనుల్లోకి వరద నీరు చేరింది. రోజుకు 18,500 టన్నులు బొగ్గు ఉత్పత్తి కావాల్సి ఉండగా వర్షం కారణంగా శుక్రవారం 10,496 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశారు. రెండో రోజూ కూడా ఇదే పరిస్థితి. సంస్థకు సుమారు రూ.3.5 కోట్ల నష్టం వాటిల్లింది. గనుల్లో చేరుతున్న నీరును మోటార్ల సహాయంతో బయటకు తోడేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



మణుగూరు ఓసీలోకి చేరిన వర్షపునీరు

ఆగని వాన... ఆగిన బొగ్గు ఉత్పత్తి

ఇల్లెందుటౌన్: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లెందు ఏరియాలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి స్తంభించిపోయింది. ఏరియాలోని జేకే-5 ఓసీలో భారీగా వర్షం కురవడంతో ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. శనివారం పూర్తిస్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేపట్టలేకపోయారు. వర్షం మూలంగా సింగరేణి యాజమాన్యానికి భారీగానే నష్టం సంభవించింది. ఇల్లెందు పట్టణంలో కురిసిన వర్షంతో జనజీవనం స్తంభించింది. చిరువ్యాపారులు, ఫుట్‌పాత్ వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. పాఠశాలల్లో హాజరుశాతం గణనీయంగా తగ్గింది. దో నెంబర్ బస్తీలో బుగ్గవాగు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



ఇల్లెందులో నిలిచిన లారీలు

విద్యుత్ ఎన్నికల్లో గెలుపు కోసం..

పొత్తులు..ఎత్తులు

- బరిలో నాలుగు సంఘాలు
- ప్రధాన పోటీ రెంటి మధ్యే
- సోషల్‌మీడియాలో సాగుతున్న ప్రచారం

కేటీపీఎస్(పాల్వంచ): విద్యుత్ సంస్థల్లో నిర్వహించనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపు కోసం కార్మిక సంఘాలు కొత్తప్రయోగాలు చేస్తున్నాయి. ఇప్పటికి నాలుగుసంఘాలు మాత్రమే బరిలో ఉన్నట్టు ప్రకటించటంతో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో వివిధ సంఘాలు లోపాయికారీ ఒప్పందాలకు తెరలేపుతున్నారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) కాంప్లెక్స్‌లో సుమారు 1,900 ఓట్లు ఉండటంతో సంఘాలన్నీ ఇక్కడే దృష్టి కేంద్రీకరించాయి. 1535, 1104, 327, టీఆర్‌వీకేఎస్ సంఘాలకు చెందిన ప్రముఖ నాయకులు పాల్వంచ లోనే ఉంటూ తమ ప్రాబల్యాన్ని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్(1535)బలంగా ఉండటంతో ఆ ఓట్లకు గండి కొట్టేందుకు ఇతర సంఘాలు ప్రయత్నాలు ప్రారంభించాయి. విద్యుత్ ఉత్పత్తి సరఫరా కేంద్రాలయిన సీపీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్‌లతో పాటు ట్రాన్స్‌కోలో 1104, 327 సంఘాలు బలంగా ఉన్నాయి. జాతీయ సంఘాల ఒప్పందం మేరకు ఏఐటీయూసీ అనుబంధ హెచ్-64, ఆంధ్రప్రదేశ్‌లోని అధికార తెలుగుదేశం పార్టీ తెలుగునాడు ట్రేడ్ యూనియన్ అనుబంధ తెలుగునాడు విద్యుత్ కార్మికసంఘం(టీఎన్‌వీకేఎస్)లు ఐఎన్‌టీయూసీ అనుబంధ 327 కార్మికసంఘానికి మద్దతుప్రకటించాయి. దీంతో విద్యుత్ సంస్థల్లో 327, 1104ల మధ్య పోటీ నెలకొనే అవకాశం ఉంది. అయితే తెలంగాణలో ఇటీవల 20,903 మంది కాంట్రాక్టు కార్మికులను ఆయా విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకున్న నేపథ్యంలో అధికార టీఆర్‌ఎస్ అనుబంధ టీఆర్‌వీకేఎస్‌పైన అభిమానం ఉన్నా గెలిచే సత్తా లేకపోవటం తో కార్మికులు 327వైపు మొగ్గుచూపే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే 1104 కార్మిక సంఘం టీఆర్ వీకేఎస్‌తో పొత్తుపెట్టుకుంటే రెండు సంఘాలమధ్య హోరాహోరీ పోరుసాగనుందని వారు పేర్కొంటున్నారు. ఇక జెన్కోలో బలంగా ఉన్న 1535కు విద్యుత్ సరఫరా సంస్థల్లో బలం లేకపోవటం తో తాము అక్కడ బరిలో నిలిచే సంఘానికి మద్దతు ఇస్తామని జెన్కోలో ఏ సంఘమైనా తమకు మద్దతు ఇస్తే వారి విజయానికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని 1535 నేతలు పేర్కొంటున్నారు. 28 సంవత్సరాల క్రితం ఉమ్మడి విద్యుత్ సంస్థలో ఎన్నికలు జరగ్గా విద్యుత్ సంస్థలు జెన్కో ట్రాన్స్‌కో, డిస్కంలుగా విడిపోయిన తరువాత తొలిసారి జరుగుతున్న ఎన్నికలను సంఘాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో 3,719మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉన్నట్టు ఆయా సంస్థలు జాబితాలు సిద్ధం చేశాయి. సెప్టెంబర్ 8వతేదీన ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో కార్మిక నాయకులు ఎవరిప్రయత్నాల్లో వారున్నారు. 19వ తేదీన కార్మికశాఖ కమిషనర్ వద్ద తుదిదశ చర్చలు జరిగిన పిమ్మట ఎన్నికల ప్రచారం ఊపందుకోనున్నది. కార్మికశాఖ ఇప్పటికే డమ్మీ బ్యాలెట్ పేపర్‌ను విడుదల చేయటంతో కార్మికసంఘాలు సోషల్ మీడియాద్వారా ప్రచారం చేస్తుండటం గమనార్హం

పాల్వంచ కేటీపీఎస్ కాంప్లెక్స్, కరీంనగర్ పెద్దపల్లి జిల్లాలోని రామగుండం థర్మల్ పవర్ స్టేషన్, వరంగల్ జిల్లా జయశంకర్ జిల్లాబూపాలపల్లిలోని కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్, హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ కార్పొరేట్, నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్, పోచంపాడు, పుట్టంగండిలోని ఎలిమినేటి మాధవరెడ్డి పవర్‌స్టేషన్, జోగులాంబ గద్వేల్ జిల్లాలోని పోచంపాడు హైడల్ స్టేషన్, నిజామాబాద్ జిల్లాలోని మినీహైడల్ స్టేషన్, నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్‌ఎల్‌బీహెచ్‌ఎస్ తదితర కర్మాగారాల కార్మికులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇవి కాక విద్యుత్ సరఫరా సంస్థలైన ట్రాన్స్‌కో, ఎన్‌పీడీసీఎల్, సీపీడీసీఎల్ లలో సుమారు 14వేల ఓట్లు ఉన్నాయి.

అన్నపురెడ్డిపల్లి — అధికారుల సమాచారం

సీఐ	9440767199	ఎంపీడీవో	9440906928
ఎస్ఐ	8096500465	ఏవో	7288894255
తహసీల్దార్	9666837323	పీహెచ్‌సీ	9440906928

వీడని ముసురు

- నియోజకవర్గ వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షం
- పెదవాగు నుంచి 5,640 క్యూసెక్కుల నీరు విడుదల
- పొంగిన వాగులు ● పలుచోట్ల రాకపోకలకు ఆటంకం
- నిండుకుండల్లా చెరువులు ● చిత్తడిగా మారిన రహదారులు



పెదవాగు ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు



అనంతారంలో పొంగుతున్న వాగు

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్/ చంద్రుగొండ: అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండ వర్షం కురుస్తోంది. దీంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. చెరువులు జలకళను సంతరించుకున్నాయి. కొన్ని చొట్ల వాగులు, వంకలు ఉప్పొంగడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. అశ్వారావుపేట మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం మద్యాహ్నం వరకు 40 మి.మీ, ములకలపల్లి మండలంలో 56.8మి.మీ., చంద్రుగొండ మండలంలో 33,4మి.మీ. అన్నపురెడ్డిపల్లి మండలంలో 50.8మి.మీటర్లు, దమ్మపేట మండలంలో 38 మి.మీ. వర్షపాతం నమోదు అయ్యింది.

రెండుసార్లు గేట్లు ఎత్తివేత

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెదవాగు ప్రాజెక్టు నిండిపోయి శుక్రవారం అర్ధరాత్రి ఒకసారి, శనివారం ఉదయం ఒకసారి గేట్లు తెరిచి 5,640 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు పెదవాగు ఏఈఈ కిషోర్‌వర్మ తెలిపారు. ప్రాజెక్టునుంచి నీటిని విడుదల చేయడంతో గుమ్మడపల్లి- రంగాపురం మధ్య రాకపోకలకు ఆటంకం కలిగింది. పెదవాగు పొంగిపొర్లడంతో అనంతారం, బచ్చువారిగూడెం సమీపాల్లోని రోడ్లపైనుంచి నీరు భారీగా వెళుతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని మొద్దుల మాడ, బోగందానిచెరువు, గుండేటివాగు, పాలవాగు, నారాయణపురం చెరువు, కోతుల వాగు, దబ్బతోగు, లోతువాగు, దాదాపు అన్ని చెరువులు నిండిపోయి జలకళను సంతరించుకున్నాయి. ములకలపల్లి మండలంలోని మూకమామిడి ప్రాజెక్టులోకి 22 అడుగులకు నీరు చేరడంతో అలుగుపారుతుంది. చంద్రుగొండ మండలంలోని వెంగళరావు ప్రాజెక్టు పూర్తిగా నిండిపోయింది. చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మండలాల్లోని చెరువులు నిండాయి. చంద్రుగొండ మండలం లోతట్టు ప్రాంతాల్లోని పత్తిచేలు నీట మునిగాయి.

చిత్తడిగా మారిన రహదారులు

నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలల్లోని అంతర్గత రహదారులు చిత్తడిగా మారాయి. కొన్ని చొట్ల రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. అశ్వారావుపేటలోని రహదారులన్నీ అధ్వానంగా మారాయి. వరి పంట నాట్లు పూర్తికావస్తున్నాయి. పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు వర్షాలు మంచి లాభాన్ని చేకూరుస్తున్నాయి. ఎడతెరిపి లేని వర్షంతో కూలీలు ఇళ్లకే పరిమితమయ్యారు. కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో ఆటంకం కలిగింది.



బురదమయంగా చంద్రుగొండలోని అంతర్గత రహదారి



అన్నపురెడ్డిపల్లిలో రోడ్డు పైనుంచి ప్రవహిస్తున్న నీరు



చెరువును తలపిస్తున్న పేటలోని కాలింగ్ బాజార్ రోడ్డు

నిండుకుండల్లా చెరువులు

- 'కాకతీయ' పనులపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి
- పెరిగిన భూగర్భ జలాలు
- హర్షం వ్యక్తం చేస్తున్నరైతులు



జలకళను సంతరించుకున్న దమ్మపేట పేరంటాళ్ల చెరువు

దమ్మపేట: రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు నీటితో జలకళను సంతరించుకున్నాయి. జూన్, జూలై మాసాల్లో కురిసిన వర్షాలకే చెరువులు నీటితో నిండాయి. దమ్మపేట మండలంలోని మల్లె పూలవాగు ద్వారా శ్రీరాంపూరం పెద్దచురువు నుంచి నీరు సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు నిండుతుంది. అక్కడ నుంచి ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాల్వద్వారా వేంసూరు మండలంలోని చెరువులన్ని నిండుతాయి. దమ్మపేట మండలంలో మొత్తం 264 చెరువులు ఉన్నాయి. మిషన్ కాకతీయ మూడు దశల్లో 159 చెరువులకు మరమ్మతులు చేశారు. దీంతో చెరువుల్లో నీటి సామర్థ్యం పెరగడమే కాకుండా భూగర్భ జలాల నీటి మట్టం పెరిగింది. చెరువుల కింద పదివేల ఎకరాల్లో మాగాణి సాగవుతుండగా మరో పదివేల ఎకరాల్లో బోరుబావులపై ఆధారపడి రైతులు వరి సాగుచేస్తున్నారు. రైతులు వరి నాట్లను ఆనందంతో పూర్తి చేశారు.

తొలి నుంచి మంత్రి పర్యవేక్షణ

మండలంలోని చెరువుల మరమ్మతులపై తొలి నుంచి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. పూర్తి స్థాయి పనులు జరిగేలా అధికారులకు దిశ నిర్దేశం చేయడం, పనులను రైతులు పర్యవేక్షించేలా భాగస్వామ్యం చేశారు. కాకతీయ పుణ్యామా అని దశాబ్దాల నాటి చెరువులకు పూర్తిస్థాయి మరమత్తులు జరిగాయి. మోటర్లపై ఆధారపడి అత్యధికంగా పంటలు సాగుచేసే రైతులు భూగర్భ జలాలు అమాంతం పెరగడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుట్టలుగా పేరుకున్న ఉత్తరాలు

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

అశ్వారావుపేట టౌన్: అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు తపాల ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. శనివారానికి సమ్మె నాలుగో రోజుకి చేరింది. సమ్మె కారణంగా కార్యాలయంలో ఉత్తరాలు గుట్టలు గుట్టలుగా పేరుకు పోయాయి. ఇదేవిదంగా సమ్మె కోనసాగితే ఇబ్బందులు తప్పవని పలువురు పేర్కొంటున్నారు. తపాల ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నారు. శనివారం సమ్మెలో సుబ్రమణెశ్వరరావు, పాశం రామారావు, దుర్వసరావు, యాకుభ్, పైజుద్దీన్ పాల్గొన్నారు.



ఉత్తరాల బస్తాలు

ప్రభుత్వ విద్య పరిరక్షణకు ఉద్యమించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంటి ● మండల కమిటీ ఎన్నిక

ములకలపల్లి: ప్రభుత్వ విద్య పరిరక్షణకు విద్యార్థులు సంఘటితమై ఉద్యమించాలని, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు జేడీ చంటి పిలుపునిచ్చారు. శనివారం ములకలపల్లిలో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను విచ్ఛిన్నం చేస్తుందని ఆరోపించారు. సంక్షేమ హాస్టళ్లలో మౌలి వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ములకలపల్లి మండల కార్యవర్గాన్ని 22 మందితో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బజ్జూరి ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చాముకూరి సాయి, నిఖిల్, గర్ల్స్ కన్వీనర్‌గా గజ్జల సౌఖ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జల సందీప్, జర్పుల ఉపేందర్, నరాటి రమేష్, శివ, దినేష్, భాస్కర్, ముత్తేశ్వరరావు, శ్రావణి, అనూష తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంటి

'టీకా వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి'

అశ్వారావుపేట రూరల్: తట్టు, రూబెల్లా వ్యాధి నివారణకు టీకా వేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు హరీశ్, ప్రసాద్ సూచించారు. వినాయకపురం, గుమ్మడివల్లి పీహెచ్‌సీల పరిధిలోని ఆసుపాక, మామిళ్లవారిగూడెం, సున్నంబట్టి, అశ్వారావుపేట, పెదవాగుప్రాజెక్టు, నారాయణపురం కాలనీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు టీకాలువేశారు. కార్యక్రమంలో హెచ్ఈవో రాజు, హెచ్ఎస్ శ్రీను, రమణారావు, హెల్త్‌అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

'ఫొటో గ్రాఫర్లను ఆదుకోవాలి'

ఘనంగా ప్రపంచ ఫొటో గ్రాఫర్ల దినోత్సవం

అశ్వారావుపేట: ప్రపంచ ఫొటోగ్రాపర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అశ్వారావుపేట పట్టణంలో ఫొటో గ్రాపర్లు భారీ ర్యాలీని నిర్వహించారు. ముందుగా కెమెరా సృష్టికర్త చిత్రపటానికి పూల దండ వేసి, నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు. పేరాయిగూడెంలోని అనాథ పిల్లల పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, చెప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు వారా రాము మాట్లాడుతూ ప్రభుత్వం ఫొటో గ్రాపర్లను ఆదుకోవాలని, రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పల్లేల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు హుస్సేన్, గౌరవ సలహాదారులు పసుమర్తి ఆదినారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీను, గోపి, షఫీ పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న ఫొటో గ్రాఫర్లు

వృథాగా సాగునీరు

- పట్టించుకోని అధికారులు ● ఆందోళనలో రైతులు

చంద్రుగొండ: చంద్రుగొండ బస్టాండ్ సమీపంలోని ఊర చెరువులోని సాగునీరు వృథాగా పోతోంది. జాతీయ రహదారుల పనుల విస్తరణలో భాగంగా నిర్మించిన కాల్వ తూరలను తొలగించారు. మళ్లీ ఆ తూరలను వేయకపోవడంతో నీరు వృథాగా పోతుంది. ఊర చెరువు పరిధిలో 100 ఎకరాలపైన ఆయకట్టు ఉండగా ప్రధానంగా రైతులు వరిని సేద్యం చేస్తారు. గతేడాది మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ.14లక్షలతో చెరువులకు మరమ్మతులు చేశారు. ఆ సమయంలో చెరువు కాల్వలను నిర్మించారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో రోడ్డు అడుగు భాగాన ఉన్న తూరలను తొలగించి సైడ్ డ్రైయిన్‌లు నిర్మించారు. దీంతో సాగునీరు పొలాలకు వెళ్లేందుకు ఆటంకంగా మారింది. తూముల నుంచి వచ్చిన నీరు కాల్వలు నిండి వృథాగా పోతుంది. ప్రస్తుతం ఆయకట్టు రైతులు వరి నాట్లనువేస్తున్నారు. ఈ సమస్య పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



వృథాగా పోతున్న నీరు

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్ లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

చత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో చత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డురకిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయామ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్థకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: q ట్రే డ్రయ్యర్ q రోస్టర్ q ఫ్రయ్యింగ్ పాన్ q కోటింగ్ పాన్ q ప్యాకింగ్ మిషన్ q తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: q జీడిపప్పు q వేరుశనగ గింజలు q డ్రై బఠాణీలు q వంట నూనె q ఉప్పు q మసాలా దినుసులు q ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ q అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81
2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these
3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50
4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
   (1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
   (5) None of these
5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
   = ?
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
   (1) 47% (2) 54% (3) 57% (4) 50%
   (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
   (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
   (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
   (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
   (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 125 ?
   (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
   (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
   (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
   (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
   (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
   (5) None of these

B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.



RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$

$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$

$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$

$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$

$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$

$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$

$=\frac{117+9-80}{26}$

$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$

$=(21\times207\times7)\div(196\times23)$

$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25

$\Rightarrow$ 1457.58 – ? = 1294.25

$\Rightarrow$? = 1457.58 – 1294.25

= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$

$=\frac{(110+64+16)^2}{100}+375+544$

$=\frac{36100}{100}+919$

= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total

$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$

= 105 + 60 + 28 + 29 + 57 + 109

= 388

7. (4) Required average

$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$

$=\frac{1}{10}\times290$

= 29

8. (2) Required percentage (%)

$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$

$=\left(\frac{27}{66}\times100\right)\%$

$=40.90\%\approx41\%$

9. (5) Required difference

$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$

= (26 + 114) – (28 + 72)

= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam

$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$

= 84 + 48 + 24 + 23 + 53 + 105

= 337

$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$

= 50.29 %

≈ 50%

(11-15) :


11. (2) The number series is as follows:
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
$19 + 2\times2^3 = 35$
$35 + 2\times3^3 = 89$
$89 + 2\times4^3 = 217$
$217 + 2\times5^3 =$ **467**
$467 + 2\times6^3 = 899$

15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x

$\therefore$ No. of empty pipe = $8-x$

ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$

$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$

$\Rightarrow 32-4x-3x=4$

$\Rightarrow 7x=28$

$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.

$\therefore$ Distance covered by the smaller wheel in one revolution

$=2\times\frac{22}{7}\times3.5=22$ cm

$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec

$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)

Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm

$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)

ATQ,


$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$

$\Rightarrow 20x+10x=1980$

$\Rightarrow 30x=1980$

$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్


నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com


ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్)
అర్హత: డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in


చర్ల మండలం ఈతవాగు చప్టాపై వెళ్తున్న వాహనదారులు


గుండాల మండలం మర్కోడు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న జల్లేరువాగు


సింగరేణి ఓపెన్‌కాస్టులో చేరిన నీరు


అనంతారం సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెదవాగు


చంద్రుగొండ మండలంలో పత్తి చేలో నిలిచిన నీరు


మణుగూరు మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న కోడిపుంజుల వాగు

కుండపోత!

- జిల్లాలో రెండోరోజూ జోరువాన
- కిన్నెరసాని మూడు గేట్లు ఎత్తివేత 15వేల క్యూసెక్కుల నీరు విడుదల
- తాలిపేరు 11 గేట్లు ఎత్తి 42,150 క్యూసెక్కులు..
- ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

(కొత్తగూడెం-ఆంధ్రజ్యోతి): జిల్లాలో శనివారం రెండో రోజూ కూడా ఎడతెరిపిలేని వర్షం కురిసింది. జిల్లాలో సగ టున 41.2మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో పలు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించడంతో జన జీవనం స్తంభించి పోయి రాకపోకలకు అంతరాయమేర్పడింది. పాల్వంచలోని కిన్నెరసాని రిజర్వాయర్‌కు నీరు అధికంగా చేరడంతో మూడు గేట్లు ఎత్తివేసి 15వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. చర్ల మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టు లోకి భారీ గా వరదనీరు వస్తోంది. అప్రమత్తం అయిన అధికారులు శనివారం ఉదయం ప్రాజెక్టు 25 గేట్ల లో 11 గేట్లు పూర్తిగా ఎత్తి 42,150 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 71.70 మీటర్లుగా ఉంది. ఈత వాగు చప్టాపై నుంచి నీరు ప్రవహించడంతో ఐదారు గ్రామాలకు రాకపోకలకు అంతరాయమేర్పడింది. దీపాల వాగు పొంగి ప్రవహించడంతో ఉద్దీపేట, పూసుగుప్ప, టేకు ఏరు, తదితర గ్రామాలకు రాకపోకలకు అంతరాయమేర్పడింది. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల నార చీరల వద్ద ఉన్న సీతమ్మ విగ్రహం మునిగింది. ఎగువన కురుస్తున్న గౌరారం-పైడిగూడెం మధ్య చినగుబ్బలమంగి వాగు స్వల్పంగా పెరుగుతోంది. గుండాల మండలంలోని వాగులు, వంకలు సైతం ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి. మల్లన్న వాగు, కిన్నెరసాని, ఏడు మెళికల వాగు, దున్నపోతు వాగు, నడి వాగులు సైతం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. 15 గ్రామాలకు గుండాల మండల కేంద్రానికి రాకపోకలకు స్తంభించాయి. దేవర్లగూడెం, రోళ్లగడ్డ, రోళ్లగడ్డ తండా, నర్సాపురం తండా, నర్సాపురం, కన్నాయిగూడెం, బొజ్జలబోడు, నాగారం, తాళ్లగూడెం, పడమట వంచ, దుమ్ముగూడెం, ఎలుకలగడ్డ, ఘనాపూర్, పక్కీళ్ల గూడెం, సాయనపల్లికి రాకపోకలు స్తంభించాయి. ఆళ్లపల్లి మండలంలో జిల్లేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. అడవిరామవరం, నమిడిగూడెం, లొద్దిగూడెం, పాతూరు, పెద్దూరు, కర్ణగూడెం, తునికి బండ, తిప్పనపల్లి, తీగల వంచన, రావిలంక లాంటి తొమ్మిది గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

24 గంటల వ్యవధిలో..


అశ్వారావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గేటును 24గంటల వ్యవధిలోనే రెండుసార్లు ఎత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేశారు. మండలంలోని కన్నాయిగూడెం, గుబ్బలమంగమ్మ ఆలయ ప్రాంతం, కావడిగుండ్ల, కంట్లం, అనంతారం ప్రాంతాల నుంచి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులకంటే వరదనీరు అధికంగా రావటంతో నీటిపారుదల శాఖ అధికారులు ఒక్క గేటును ఎత్తి నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. దాదాపు 14గంటల పాటు గోదావరిలోకి నీటి విడుదల కొనసాగింది. మొత్తం 150 ఎంసీ ఎఫ్‌టీ నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు జేఈఈ కిషోర్‌వర్మ తెలిపారు. నీటి విడుదలతో గుమ్మడివల్లి, రంగాపురం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచాయి.

ములకలపల్లి మండలంలోని మూకమామిడి ప్రాజెక్ట్ అలుగుపారుతోంది. పాల్వంచ మండలంలో బూడిదవాగు ప్రవహించడంతో రాజాపురం, యానంబైలు మధ్య రాకపోకలకు అంతరాయమేర్పడింది.



తాలిపేరు గేట్లు ఎత్తిన దృశ్యం

బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయమేర్పడింది. రోజుకు 50నుంచి 60వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాల్సి ఉండగా, వర్షం కారణంగా సగానికి సగం ఉత్పత్తి తగ్గిపోయింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో వర్షపు నీరు చేరడం వల్ల ఓవర్ బర్డెన్ (మట్టి తీసే పనుల)కు అంతరాయమేర్పడుతుంది. దీంతో బొగ్గు ఉత్పత్తి చేసే యంత్రాలు ఓపెన్ కాస్ట్ గనుల్లోకి వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడంలేదు.


కిన్నెరసాని గేట్లు ఎత్తిన దృశ్యం


జలకళతో తొణికిసలాడుతున్న కిన్నెరసాని



దోమ.. ప్రాణాలు తీస్తోంది

భద్రాచలం: దోమ.. ఈ రెండు అక్షరాల పేరు వింటేనే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు హడలెత్తుతున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. పగలు, రాత్రి అనే బేధం లేకుండా దోమలు ఏజెన్సీ ప్రాంతాల్లో స్వైర విహారం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో మైదాన ప్రాం తాల్లోనూ దోమల బెడద పెరుగుతోంది. దీనికి కారణం పరిసరాల అపరిశుభ్రత, పారిశుద్య లోపం కారణాలు. ఆశ్చర్య కరమైన విషయం ఏమిటంటే దోమల నియం త్రణ కోసం దేశంలోని 29 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రజలుమ ఏటా రూ.500 కోట్లు వెచ్చిస్తున్నారని అంచనా. ఇంత భారీ మొత్తంలో దోమల నియంత్రణకు చర్యలు చేపడుతున్నా ఫలితం ఉండటం లే దు. మలేరియా, డెంగ్యూల కారణంగా ఏటా 1500 మందికి పైగా దేశంలో మృతి చెందు తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నేడు ప్రపంచ దోమల దినాన్ని పురస్కరిం చుకొని ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

తొలుత గుర్తించింది డా. రోనాల్డ్ రాస్. .

ప్రపంచ దోమల దినోత్సవం అనగానే మనకు మొదట గుర్తుకు వచ్చేది డా. రోనాల్డ్ రాస్. ఉత్తరాఖండ్‌లోని ఆలంవోరా అనే చోట జన్మించిన ఆయన మలేరియా పారాసైట్ గుర్తించేందుకు అనేక పరిశోదనలు చేశారు. చివరకు దోమ కడుపులో బొడిపెలు లాంటివి గుర్తించారు. ఇది శరీరంలోని ద్రవాల ద్వారా లాలాజల గ్రంధుల ద్వారా గ్రంథుల్లో చేరడం దోమ కుట్టినప్పుడు అది మన శరీరంలోని రక్తంలోకి వస్తుంది. ఈ విషయాన్ని 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. ఈ తేదీనే ప్రపంచ దోమల దినోత్సవంగా గుర్తించారు. 1902లో రోనాల్డ్ రాస్‌కు దోమలపై పరిశోధనకు గాను నోబెల్ బహుమతి ప్రకటించారు

వెయ్యి గ్రామాల్లో పీఎఫ్ కేసులు అధికం

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని వెయ్యికి పైగా గ్రామాల్లో పాల్సీఫారం కేసులు(పీఎఫ్) అధికంగా ఉంటున్నాయి. ఈ విషయం వైద్య ఆరోగ్యశాఖ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలోనే తేటతెల్లమైంది. ఈ గ్రామాల్లో పీఎఫ్ కేసులు, డెంగ్యూ కేసులు అధికంగా రావడానికి ప్రధానకారణం పరిసరాల అపరిశుభ్రత, పారిశుద్య లోపం, అవగాహన రాహిత్యమని చెప్పక తప్పదు. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈఏడాది ఇప్పటి వరకు 480 కేసులు నమోదు కాగా ఖమ్మం జిల్లాలో డెంగ్యూ కేసులు 214 నమోదు కావడం ఆందోళన కలిగించే అంశం.

ఏసీఎం స్ప్రేయింగ్‌కే ఏటా రూ.42 లక్షలు ఖర్చు

రాష్ట్రంలో దోమల ప్రభావం ఉన్న జిల్లాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే ప్రథమం. ఇక్కడ మలేరియా జ్వరాలు సోకకుండా ఆల్ఫాసైఫర్ మిథిన్(ఏసీఎం) 5 శాతం మందును నిర్దేశించిన 720 గ్రామాల్లో స్ప్రేయింగ్ చేస్తున్నారు. ఏటా రెండు విడతలుగా ఈ స్ప్రేయింగ్‌ను నిర్వహిస్తున్నారు. 24 పీహెచ్‌సీల్లో 180 మందిని వినియోగిస్తున్నారు. స్ప్రేయింగ్ నిర్వహించినందుకు గాను వారికి రూ.42 లక్షలు వేతనాలు కింద చెల్లిస్తున్నారు. కాగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి డా. లక్ష్మారెడ్డి వైద్య ఉన్నతా ధికారులు, జిల్లా కలెక్టర్లతో జరిగిన కీలక సమావేశంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు భద్రాద్రి జిల్లాకు అధికంగా ఏసీఎం పౌడర్‌ను కేటాయించాలని దీని ద్వారా మరిన్ని గ్రామాల్లో దోమలు నియంత్రించేందుకు వెసులుబాటు ఉంటుందని సూచించినట్లు తెలిసింది. ఖమ్మం జిల్లాలో డెంగ్యూ కేసు లు అధికంగా నమోదవుతుం డటంతో 280 గ్రామాల్లో ఫోకల్ స్ప్రేయింగ్‌ను, 14 గ్రామాల్లో ఏసీఎం స్ప్రేయింగ్‌ను నిర్వహిస్తున్నారు.

ఒక దోమ తెరకు రూ.300

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా, డెంగ్యూ జ్వరాల నుంచి నివారించేందుకు ప్రభుత్వం దోమ తెరలను అందజేస్తోంది. ఇందు కోసం ఒక్కొక్క దోమ తెరకు రూ.300 వరకు వెచ్చిస్తోంది. గత ఏడాది 51 వేల దోమ తెరలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించగా అందులో 49,250 దోమ తెరలను ఏజెన్సీవాసులకు పంపిణీ చేశారు. తాజాగా మరో 1.50 లక్షల దోమ తెరల కోసం అధికారులు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. కేంద్ర ప్రభుత్వం దోమ తెరలను పంపిణీ చేసే సమయంలో మూడేళ్ల యాన్యువల్ పారాసైట్ ఇండెక్స్‌ను (ఏపీఐ) పరిశీలించి అందులో ఐదు కంటే అధికంగా ఉన్న గ్రామాల్లో పంపిణీ చేసింది. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో ఒక్క మలేరియా పాజిటివ్ కేసు వచ్చినా దోమ తెరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది.

గ్రామ పంచాయతీలదే కీలక పాత్ర

దోమలను నియంత్రణలో గ్రామ పంచాయతీలదే కీలక పాత్ర.. గ్రామాల్లో అపరిశుభ్ర వాతావరణంతో దోమలు స్వైర విహారం చేస్తుంటే వాటిని నియంత్రించేందుకు పారిశుధ్య చర్యలు చేపట్టాల్సి ఉంది. గతంలో భద్రాచలం ఐటీడీఏ పీవోగా డి.దివ్య పని చేసిన సమయంలోఉమ్మడి జిల్లాలోని 275 పంచాయతీలకు ఫాగింగ్ మిషన్, స్ప్రేయింగ్ పంపులు ఇతరత్రా పరికరాలను మలేరియా కిట్ రూపంలోఅందజేశారు. చాలా చోట్ల అధికారుల పర్యవేక్షణ లోపంతో నిష్ప్రయోజనంగా ఉన్నాయనే విమర్శలున్నాయి. దోమలను నియంత్రించాలంటే ప్రతి ఏటా గ్రామ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో కీలకమవుతోంది. గతంలో ఇదే రీతిలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్పొరేట్ సెక్టారు పరిధిలోని గ్రామాల్లో సంబంధిత కంపెనీలు దోమల నియంత్రణకు చర్యలు చేపట్టేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది.




ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం వల్లే దోమలు వ్యాప్తి చెందుతున్నాయి

ఆఫీసుల్లో ఆహ్లాదం..!



మొక్కలతో కళకళలాడు తున్న ఏన్కూరు మార్కెట్ కమిటీ కార్యాలయం



పూలమొక్కలతో అందాన్ని సంతరించుకున్న రెవెన్యూ కార్యాలయం



ఏన్కూరు: ఏన్కూరులోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. హరితహారంలో భాగంగా మూడేళ్లుగా అధికారులు కార్యాలయాల ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటారు. మార్కెట్ కమిటీ కార్యాలయం, తహసీల్దార్, సహకార సంఘం కార్యాలయం, పోలీస్‌స్టేషన్ తదితర ఆఫీసుల్లో మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. అధికారులు, సిబ్బంది మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవడంతో కార్యాలయాలన్నీ పచ్చదనంతో ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి.



మొక్కలతో కళకళలాడుతున్న పోలీస్‌స్టేషన్

ఇబ్బందుల్లో ఇంటి దీపం..!

● ఇటు ఇల్లు.. అటు ఆఫీసు
● బతుకు పోరాటంలో బహుముఖ పాత్ర
● కనిపించని ఒత్తిడితో మహిళల సతమతం
● అనారోగ్యం బారిన స్త్రీలు
● మానసికోల్లాసంతోనే రుగ్మతలు దూరం

సృష్టికి మూలం స్త్రీ. అమ్మగా, సోదరిగా, భార్యగా ఇలా వివిధ రూపాల్లో ఆమె చేసే సేవలు మరువలేనివి. అలసట ఎరుగని మనిషి 'ఆమె'. లోకానికి వెలుగునిచ్చేది సూర్యుడు. ఇంటికి వెలుగునిచ్చేది గృహిణి. ఇద్దరిదీ అలుపెరగని ప్రయాణమే. ప్రతీరోజు బాధ్యతలు నిర్వర్తించాల్సిందే. పొద్దు పొడవక ముందు వంటింట్లో పొయ్యి వెలిగించడంతో మొదలయ్యే దినచర్య.. పొద్దుపోయాక ఏ రాత్రికో ముగుస్తుంది..! కుటుంబ సభ్యుల సేవలో తరిస్తూ తిండి, నిద్రకు సైతం దూరమయ్యే మహిళలకు కొదవేలేదు. ఐదు నిమిషాలు ఆలస్యంగా లేస్తే.. ఆ ప్రభావం ఎంతో ఆమెకు మాత్రమే తెలుసు. పిల్లలకు క్యారేజీ కష్టమవ్వొచ్చు. స్కూల్ బస్సు మిస్ కావొచ్చు. టిఫిన్లు ఆలస్యం కావచ్చు. తాను కార్యాలయానికి ఆలస్యంగా వెళ్లాల్సి రావచ్చు. లేచింది మొదలు.. పనులతో యుద్ధమే. ఒక ఇల్లాలు రోజుకు దాదాపు 17 గంటలపాటు శ్రమిస్తుందట..! ఇంతచేసినా.. చివరికి ఎదురయ్యేది అవమానాలే.

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం

పిల్లలతో ఎక్కువ గడపాలి..

ఈ కాలంలో తల్లిదండ్రులు పిల్లలతో గడిపే సమయం అరుదైంది. ఉదయం లేవగానే తల్లిదండ్రులు ఆఫీసులకు, పిల్లలు విద్యాలయాలకు పరిగెత్తుతున్నారు. అయితే.. మహిళలు ఒత్తిడి నుంచి బయటపడాలంటే పిల్లలతో ఎక్కువసేపు గడపాలి. అవకాశం దొరికినప్పుడల్లా ఆటపాటలతో వారిని అలరిస్తే దగ్గరవుతారు. దీనివల్ల మహిళల్లోనూ మానసిక అలసట దూరమవుతుంది. స్కూల్లో ఎదురైన అనుభవాలను పిల్లలు తల్లిదండ్రులతో పంచుకోవాలనుకుంటారు. వారు చెప్పేది ఓపికగా వింటే వారి మనస్తత్వం తెలుసుకోవచ్చు. ఎలా తీర్చిదిద్దాలో ఓ అంచనా కూడా వస్తుంది. అలాగే ఇంటి పనుల్లో భాగస్వాములను చేయాలి. దీనివల్ల వారిలో విషయ పరిజ్ఞానం పెరుగుతుంది. తల్లితో ఎక్కువసేపు గడిపామన్న ఆనందం మిగులుతుంది. ఆటపాటల్లో వారితో భాగస్వాములైతే బంధం బలపడుతుంది. చిన్నారులతో కలిసి పుస్తకాలు చదవడం, పెయింటింగ్స్ వేయడం వంటివి చేయడం వల్ల రిలాక్స్ కావొచ్చు.

ఇల్లు.. ఆఫీసు..

జీవనోపాధి బాధ్యత భర్తది, కుటుంబాన్ని నడిపించే బాధ్యత భార్యది అనే మాట పాతది. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారు. వృత్తి, ఉద్యోగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తూ సత్తాచాటుతున్నారు. దీనికి అదనంగా ఇంటి పనులు సైతం తోడవుతుండడంతో మహిళలు అదనపు భారం, ఒత్తిడితో సతమతమవుతున్నారని పలు సర్వేలు చెబుతున్నాయి. ఇంటి పని, ఆఫీస్ పనులతో తెలియకుండానే ఒత్తిడికి లోనవుతున్నారు. దాదాపు 80 శాతం మంది మహిళలు ఒకేరకమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. సమయంలేక కొందరు, నిర్లక్ష్యం వల్ల మరికొందరు టీ టిఫిన్, భోజనాన్ని సకాలంలో తీసుకోలేకపోతున్నారు. దీర్ఘకాలంలో ఇది శారీరక సమస్యలకు దారితీస్తోంది. రక్తహీనత, కాళ్ల, కీళ్లనొప్పులు, బ్యాక్ పెయిన్, బీపీ, షుగర్, ఒత్తిడి వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు.

వేధిస్తున్న ఒత్తిడి భూతం..

మహిళలను వేధిస్తున్న ప్రధాన సమస్య ఒత్తిడి. పదేళ్ల క్రితం వరకు ఉద్యోగం చేసే మహిళలే ఒత్తిడికి గురయ్యేవారు. ఇప్పుడు గృహిణులు కూడా ఒత్తిడికి లోనవుతున్నారు. దీనివల్ల ఎన్నో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పనులు వాయిదావేయడం, తలనొప్పి, నిద్రలేమి, ఇరిటేషన్, అల్సర్లు, షార్ట్ టెంపర్, అప్‌సెట్ కావడం, తరచూ ఏడవడం, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు వేధిస్తుంటాయి. పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే.. అర్థరైటిస్, బీపీ, షుగర్, క్యాన్సర్, మోకాళ్ల నొప్పులు, గుండెపోటు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యలన్నింటి నుంచి బయటపడాలంటే లైఫ్ స్టైల్‌ను పూర్తిగా మార్చుకోవాలి. ఆహార నియమాలు మార్చాలి. నిర్ణీత సమయాల్లో పడుకోవడం, నిద్రపోవడం చేయాలి. నడక, గార్డెనింగ్, ఆటలు, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి. వీలైనంత ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలి. ఏడాదికి ఒక్కసారైనా ఫ్యామిలీతో పిక్నిక్‌కు వెళ్లాలి. కుటుంబ సభ్యులంతా ఉత్సాహంగా గడపడం వల్ల మానసికోల్లా సంతోపాటు దగ్గరితనం పెరుగుతుంది.

దంపతుల మధ్య విభేదాలు సహజం..

దంపతులన్నాక అభిప్రాయభేదాలు సహజం. మాటపట్టింపులు రావచ్చు. కానీ తరచూ మీ భాగస్వామి మిమ్మల్ని నిందిస్తూ ఉంటే ఆలోచించాల్సిందే అంటున్నారు నిపుణులు. ఘర్షణలు బంధాన్ని దూరం చేస్తాయి. భాగస్వామి ఏ విషయంలోనూ తరచూ నిందిస్తున్నారో తెలుసుకోవాలంటే వారు చెప్పేది వినాలి. వెంటనే మాట్లాడటానికి ప్రయత్నించకూడదు. వారికి కోపం తగ్గే వరకు శాంతంగా ఉండి నిదానంగా సమస్య వివరిస్తే పరిష్కారం లభిస్తుంది. తరచూ భాగస్వామి నిందిస్తున్నారంటే ఆయనకు బాధకలిగించే పనులేమైనా చేస్తున్నారేమో ఆత్మవిమర్శ చేసుకోవాలి. తప్పు తెలుసుకుని పరిష్కార మార్గం వెతకాలి. తరచూ వాదనలకు దిగడం సరికాదు. దీనివల్ల మానసిక ప్రశాంతత కోల్పోతారు. దాంపత్య జీవితంపైనా ప్రభావం పడుతుంది. మూడో వ్యక్తి జోక్యం ఉండకూడదు. వాగ్వాదానికి దిగడం, కేకలు వేయడం అసలు చేయొద్దు. ఫలితంగా సమస్య మరింత పెద్దదిగా మారుతుంది. మీ భాగస్వామిలో లోపాలుంటే తెలియజేయాలంటే మంచి సమయాన్ని ఎంచుకోండి. ఓ పద్ధతిని పాటించాలి. వారిలోని బలాలను, మంచితనాన్ని ప్రశంసిస్తూనే లోపాలు వివరించాలి. సరిదిద్దుకోవడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి. తద్వారా.. గొడవలతోపాటు, ఒత్తిడి తగ్గుతుంది.

ఒత్తిడి కొంతమేర మంచిదే..

వృత్తిపరమైన, వ్యక్తిగత కారణాల రిత్యా ఒత్తిడి ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైంది. ఒత్తిడి శారీరకంగానూ, మానసికంగానూ కృంగదీస్తుంది. కాకపోతే.. ఒత్తిడి కారణంగా నష్టంలేకుండా అది సాధారణ స్థాయిలో ఉన్నప్పుడు మంచి కూడా జరుగుతుందంటున్నారు మానసిక నిపుణులు. నిర్దేశిత సమయంలో ఓ పని పూర్తిచేయాలంటే అందుకు ఏకాగ్రత, శ్రద్ధ అవసరం. అనుకున్న సమయానికి పనిపూర్తిచేయాలంటే మానసికంగా కొత్త ఒత్తిడికి లోనవుతాం. ఫలితంగా పనిమీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తాం. దీంతో సకాలంలో ఆ పని పూర్తి చేయగలుగుతాం. మధ్యస్థమైన ఒత్తిడి జ్ఞాపకశక్తి పెంపొందడానికి ఎంతో దోహదపడుతుందని నిపుణులు అంటున్నారు. అనుకున్న సమయానికి పనిపూర్తిచేశామన్న సంతృప్తి మానసిక ఆనందాన్ని ఇస్తుంది. మానసిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఓ మోస్తరు ఒత్తిడి ఉన్నప్పుడు పని పూర్తిచేసేందుకు కావాల్సిన కొత్త మార్గాలను మెదడు అన్వేషిస్తుంది. ఈ క్రమంలో సృజనాత్మకంగా ఆలోచించే తీరు అలవడుతుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగి గుండె పని తీరు మెరుగుపడటమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

ఇవి ప్రమాదకర లక్షణాలు..

తరచూ అనారోగ్యం పాలవడం. ఏకాగ్రత లోపించడం. నిద్రపట్టకపోవడం, చిరాకు, కోపం, అసహనం, ఒంటినొప్పులు, ఆకలి మందగించడం వంటివి ప్రమాదకర లక్షణాలు. ఇవి తీవ్రస్థాయిలో ఎక్కువకాలం కనిపిస్తే ఒత్తిడి తగ్గించే చర్యలు పాటించడం, దినచర్యలో మార్పులు చేసుకోవడం, మంచి ఆహారం తీసుకోవడం వంటివి చేయాలి. వీటితోనూ పరిస్థితి సాధారణ స్థితికి రాకుంటే.. మానసిక వైద్య నిపుణులను సంప్రదించడం మేలు.



వీటితో ఉపశమనం..

- ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత మేల్కొనే కంటే ముందే అప్రమత్తం కావడం మంచిది. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి మితాహారం నిర్ణీత సమయాల్లో పూర్తి చేస్తే మంచిది.
- మహిళల్లో రక్తహీనత అధికంగా ఉంటున్నందున ఎక్కువగా బెల్లం వంటకాలు తీసుకోవాలి.
- ఆకుకూరలు అధికంగా తినడం, బీట్‌రూట్‌ను ఆహారంలో భాగంగా మార్చుకోవడం ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా 40 యేళ్లు దాటిన వారు తప్పనిసరిగా కాయగూరలు, ఆకుకూరలు తీసుకోవాలి.
- సాయంత్రం నాలుగు గంటల సమయంలో తీసుకునే స్నాక్స్‌లో విటమిన్ బి, కాల్షియం అధికంగా ఉండేవిధంగా చూసుకోవాలి.
- పాలు, పెరుగు ఉత్పత్తులు అధికంగా తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు లభిస్తాయి.
- గర్భిణులు ఉమ్మనీరు తగ్గకుండా ఎక్కువగా నీళ్లు తాగాలి. బాలింతలు కూడా ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోవాలి.
- మంచినీళ్లు తాగడం తగ్గిస్తే నెలసరి ఇబ్బందులు, విరేచనాల సమస్యలు ఉత్పన్నమవుతాయి. బిడ్డకు తగిన పాలు ఇవ్వాలంటే తల్లి సంపూర్ణ ఆహారం తీసుకోవాలి.
- ఆవకాయలు, పచ్చళ్లకు దూరంగా ఉంటే అంత మంచిది. ప్రతిరోజూ పండ్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.
- నట్స్, వేరుశనగ ఉండలు, నువ్వుల ఉండలు, సాయంత్రం స్నాక్స్ స్థానంలో తీసుకుంటే శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు లభిస్తాయి.
- ఉదయం అల్పాహారంగా ఇడ్లీ తీసుకోవడం మేలు.
- అన్నింటికంటే ముఖ్యంగా తరచూ చేతులు కడుక్కోవాలి.
- మజ్జిగ తాగడం, మసాలా ఆహారానికి వీలైనంత దూరంగా ఉండాలి.



సీఎంకు అవార్డు.. ఎమ్మెల్యే హర్షం

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారత ఆహార వ్యవసాయ మండలి ప్రతిష్ఠాత్మకమైన అగ్రికల్చర్ లీడర్‌షిప్ 2017 అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే జలగం వెంకటరావు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ అమలు చేస్తోన్న కార్యక్రమాలకు ఇది గుర్తింపు అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఋణ మాఫీ, నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మాణం సహా వచ్చే ఏడాది నుంచి రైతుకు ఎకరానికి రూ.8వేలు ఇవ్వాలని నిర్ణయించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. కోత లేకుండా విద్యుత్ సరఫరా అభినందనీయమని తెలిపారు.



డివిజన్ వ్యాప్తంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ, కొత్తగూడెంలో ఛాయాచిత్ర గ్రహకులు ప్రదర్శన నిర్వహించారు. జూలూరుపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే

● కొత్తగూడెం, పాల్వంచలో ఛాయాచిత్ర గ్రాహకుల ప్రదర్శన . వృద్ధాశ్రమంలో బియ్యం అందజేత ● జూలూరుపాడు ఆసుపత్రి రోగులకు పండ్ల పంపిణీ

కొత్తగూడెం సాంస్కృతికం: ఫొటో, వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటో గ్రాఫర్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి గణేష్ టెంపుల్ వరకు ర్యాలీ నిర్వహించారు. స్నేహ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు బియ్యం అందజేశారు. అనంతరం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మైలవరపు రామకృష్ణ మాట్లాడారు. ఫొటోగ్రాఫర్స్ ఐక్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని, ప్రభుత్వం తమను గుర్తించాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఫొటోగ్రాఫర్లకు ఋణాలిచ్చి చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ టౌన్ అధ్యక్షుడు చావా పాపారావు, రూరల్ అధ్యక్షుడు దామర్ల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల రాజేష్, సీనియర్ ఫొటోగ్రాఫర్లు వనంచర్ల రామకృష్ణ, కేసీఎస్. రావు, నఫీస్, అబ్దుల్ ఖదీర్, అనిల్, రాజేష్, హతీరాం, వినయ్, శంకర్, వినోద్, వెంకట నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ టౌన్: పట్టణ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీ రోడ్డు నుంచి రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ మీదుగా సీ కాలనీ గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. ఇందిరా కాలనీ సమీపంలోని యువసేన అనాథ ఆశ్రమ విద్యార్థులకు బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ మండల అధ్యక్షుడు పొంది అప్పారావు మాట్లాడారు. అందరూ ఐక్యంగా ఉండి అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజమూరి వీరభద్రం, జిల్లా కార్యదర్శి వెంకటపతిరాజు, సీనియర్ ఫొటోగ్రాఫర్స్ సుభాని, అల్లి రాము, సూర్యం, సుధాకర్, నర్సింహారావు, రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: అంతర్జాతీయ ఫొటో గ్రాఫర్ల దినోత్సవాన్ని శనివారం జూలూరుపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు మాట్లాడారు. ఫొటో గ్రాఫర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు అనుమళ్ల భద్రయ్య,గౌరవ అధ్యక్షుడు గుండా సత్యనారాయణ, దుర్గారావు, బబ్లు, వెంకటేశ్వర్లు, మోహన్, వైద్యుడు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెంలో ప్రదర్శన



పాల్వంచలో బియ్యం అందజేస్తున్న దృశ్యం



జూలూరుపాడు ఆసుపత్రిలో పండ్లు అందజేస్తున్న ఫొట్రోగ్రాఫర్లు

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: నేనే రాజు.. నేనే మంత్రి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
ఆదివారం డ్యూటీ డాక్టర్
సరళ

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 19న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 26న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	35
పచ్చిమిర్చి	30	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	35
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	30	చామగడ్డ	50
కాకరకాయ	30	అలుగడ్డ	20
బోడకాకర	120	క్యారెట్	70
బీరకాయ	25	తెల్లవంకాయ	30
దొండకాయ	20	తోటకూర	3
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	15	చుక్కకూర	3
సొరకాయ	15	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం: వనమా

పాల్వంచ టౌన్: కేశబోయిన నాగేశ్వరరావు కుటుంబానికి, విలీనం కానీ కేటీపీఎస్ కాంట్రాక్టు కార్మికులందరికీ న్యాయం జరిగే వరకు పోరాడుతానని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కేటీపీఎస్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తూ ఇటీవల మృతి చెందిన నాగేశ్వరరావు కుటుంబసభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగేశ్వరరావు ప్రాణ త్యాగం వృథాకాదన్నారు. ఆయన ప్రాణత్యాగంతో కేటీపీఎస్ అధికారుల్లో చలనం కలిగిందన్నారు. కేటీపీఎస్‌లో కాంట్రాక్టు కార్మికునిగా పని చేస్తున్న ప్రతి కార్మికుడు విలీనం అయ్యే వరకు తాను, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సత్తెనపల్లి వెంకన్న, కేశబోయిన కోటేశ్వరరావు, శ్రీను, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వనమా

కనీస వేతన జీవో కోసం 19న సమ్మె: సీఐటీయూ

కొత్తగూడెం అర్బన్: కనీస వేతనాలకు సంబంధించిన జీవోను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 19న రాష్ట్ర వ్యాప్త కార్మికసమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సాయిబాబా తెలిపారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం లేనివిధంగా లక్షలాది మందికి ఆర్థిక ప్రయోజనం కలిగించే జీవోలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. యాజమానుల మెప్పుకోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పొట్టకొడుతుందన్నారు. కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, డీఏచెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.బ్రహ్మాచారి, అన్నవరపు సత్యనారాయణ, జి.పద్మ, కె.శ్రీధర్, సి. అర్జున్, అనిల్, సదానందం, కృష్ణ, విద్యాసాగర్, వీరన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు మిఠాయిలు తినిపిస్తున్న బీజేపీ పట్టణాధ్యక్షుడు కామేష్

వేతనాల పెంపుపై బీజేపీ హర్షం

కొత్తగూడెం టౌన్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి సెంట్రల్ వర్క్‌షాపు, హెడ్డాఫీస్, మెయిన్ వర్క్‌షాపుల వద్ద శనివారం పార్టీ పట్టణాధ్యక్షులు యెర్రా కామేష్ ఆధ్వర్యంలో కార్మికులకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జీతాల పెంపు ఘనతబీజేపీకే చెందుతుందన్నారు. జాతీయ కనీస వేతనాల అమలు మేరకు కమిటీ చైర్మన్ ఆవుల గోవర్ధన్ సింగరేణి జిల్లాల్లో పర్యటించి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తెలుసుకుని కృషి చేశారన్నారు. నాయకులు మల్లేష్, భాస్కర్,రవీందర్, రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫాం సాగుతో అధిక లాభాలు: ఎంపీపీ చిట్టిబాబు

జూలూరుపాడు: ఆయిల్‌ఫాం సాగుతో అధిక లాభాలుంటాయని, ఆ రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందని ఎంపీపీ మూడు చిట్టిబాబు అన్నారు. ఆయిల్‌ఫాం సాగు పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యానవన, ఈజీఎస్ శాఖల ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆయిల్‌ఫాం రైతులకు నాలుగో ఏడాది పంట చేతికి వస్తుందని, ఎకరానికి 8నుంచి 10 టన్నుల దిగుబడి వస్తుందని, పెట్టుబడుల ఖర్చుపోను రైతులకు ఎకరానికి రూ. 50వేలు మిగులుతాయని అన్నారు. మండలానికి 100హెక్టార్లలో ఆయిల్‌ఫాంసాగు చేయించాలని ప్రభుత్వం ఆదేశించిదని, రైతులకు రాయితీపై మొక్కలను కూడ పంపిణీ చేస్తామన్నారు. ఒక్కొక్క మొక్క ధర రూ. 91లు ఉండగా రైతులకు రాయితీపై రూ.14లకే లభిస్తోందన్నారు. రైతులకు బిందుసేద్య పరికరాలను కూడ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జక్కన్ని స్వర్ణ, ఎంపీడీవో బి. భారతి, ఉద్యానవన అధికారి సందీప్, డీఆర్‌డీఏ జిల్లా వన అధికారి రత్నం, ఈజీఎస్ ఈసీ బాజీబాబా తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎంపీపీ చిట్టిబాబు

కలెక్టర్ హామీ.. ఆందోళన విరమణ

కొత్తగూడెం అర్బన్: నాలుగు రోజులుగా ఇల్లెందు జేకే5 ఓసీ భూనిర్వాసితులు చేస్తున్న రిలే నిరాహారదీక్ష శనివారం కలెక్టర్ హామీతో విరమించారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన కొనసాగుతున్న క్రమంలో అటుగా వెళ్తున్న కలెక్టర్ ఆందోళనకారులను తన ఛాంబర్‌కు పిలిపించి మాట్లాడారు. బాధితులకు న్యాయం చేస్తామని కలెక్టర్ చెప్పినట్లు టీజాక్ నాయకులు తెలిపారు. అందుకే ఆందోళన విరమించామన్నారు. ఈ కార్యక్రమంలో టీజాక్ నాయకులు మల్లెల రామనాథం, వి. భరత్, నబీ సాహెబ్, మాలోత్ దిలీప్, జె. క్రాంతి, ఇస్లావత్ దిలీప్‌కుమార్, ఇల్లెందు ఇంచార్జీ రవినాయక్, హరి, రమేష్ నాయక్, బాధిత సంఘ నాయకులు రాజుగౌడ్, అజయ్, సరస్వతి, బిందు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌తో సమావేశమైన టీజాక్ నాయకులు

ఆంధ్రజ్యోతి
కొత్తగూడెం
5
ఆదివారం 20 ఆగస్టు 2017
కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు

యోగాలో రాంబాబుకు కేంద్రప్రభుత్వ యోగ్యతాపత్రం



పాల్వంచ టౌన్: కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, స్కీం ఆఫ్ వాలంట్రీ సర్టిఫికేషన్ ఆఫ్ యోగా ప్రొఫెషనల్స్ యోగ్యతా పత్రాన్ని తాను శుక్రవారం అందుకున్నట్లు శ్రీరామ్స్ పతంజలి యోగా గురువు రాంబాబు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మినిస్ట్రీ ఆఫ్ ఆయూష్‌లో లెవల్-1 యోగా ఇన్‌స్ట్రక్టర్ సర్టిఫికేట్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన ఆయూష్‌కు, భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వద్ద నిలిచిన వరదనీరు



ఇళ్ల ముందు నిలిచిన నీరు

వానొచ్చే..వరదొచ్చే..

విడని వర్షం
చిత్తడిగా అంతర్గత రోడ్లు
జలమయమైన వీధులు

కొత్తగూడెం టౌన్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలో పలు రోడ్లు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో వర్షపు నీరు చేరి, వాహనదారులు, పాదాచారులు అవస్థలు పడుతున్నారు. కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగస్తులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు తప్పడం లేదు. పలువార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షపునీటితో పొంగిపొర్లుతున్నాయి. చిరు వ్యాపారాలపై ఏకధాటి వర్షం తీవ్ర ప్రభావం చూపింది.

పాల్వంచ రూరల్: పాల్వంచ మండలంలోని సూరారం, కేటీపీఎస్‌ల మధ్య ఎన్నో ఏళ్లుగా నిర్మించిన చప్టా కుంగిపోయింది. బూడిదవాగు వదర ప్రవాహానికి చప్టాపై నీరు ప్రవహిస్తుండటంతో పాండురంగాపురం, సూరారం గ్రామ పంచాయతీల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక అందోళన అనంతరం మూడు నెలల క్రితం ఎట్టకేలకు జెన్కో యాజమాన్యం చప్టా స్థానంలో బ్రిడ్జీ నిర్మాణానికి రూ. 1.2కోట్లు కేటాయించింది. టెండర్లు పూర్తయినా పనులు మాత్రం చేపట్ట లేదు. ప్రస్తుతం ఎడ తెరిపి లేని వర్షాలతో బూడిదవాగు పొంగి ప్రవహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పాల్వంచ టౌన్ : పట్టణ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో శ్రీనివాస బంజర కాలనీ, తెలంగాణ నగర్, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీ, వనమా కాలనీ, మంచికంటి నగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో కొన్ని వీధులు జలమయమయ్యాయి. మరికొన్ని చిత్తడిగా మారాయి. ప్రజలు బయటకు రాలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



కొత్తగూడెంలో..



పాల్వంచ శ్రీనివాసబంజరలో ఓ వీధి..



పాల్వంచ మంచికంటినగర్‌లో..

బాట ఇలా.. బడికి ఎలా?



రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాపకొల్లు పంచాయతీ పెద్దహరిజనవాడ గ్రామ రహదారి బురదమయంగా మారడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నానా అవస్థలు పడ్డారు. కొందరు చిన్నారులు కిందపడిపోయారు. రహదారికి మరమ్మతులు చేపట్టాలని తాము కోరినా.. పాలకులు పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

\- జూలూరుపాడు

'హక్కుల సదస్సు జయప్రదం చేయండి'

పాల్వంచ టౌన్: పాల్వంచ కొమరం భీం ప్రాంగణంలో 24న నిర్వహించనున్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి పరమేష్ కోరారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు పలువురు జిల్లా నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారం వాటా సాధన, సామాజిక న్యాయం, ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం సదస్సులో చర్చించనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ మండల అధ్యక్షుడు కొడుపుగంటి శ్రీనివాస్, చల్లా వెంకన్న, ఎస్‌కే. ఇమ్రాన్, కొత్తగూడెం పట్టణ కమిటీ నుంచి అత్తపురం వెంకటస్వామి, మిట్టపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభాపోటీలకు ఆదరణ పెరుగుతోంది

●విద్యార్థులకు బాలోత్సవ్ కన్వీనర్ రమేష్ బాబు అభినందన

పాల్వంచ: తమలోని ప్రతిభను గుర్తించేందుకు ప్రతిభా పోటీలు ఉపయోగపడతాయని బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు అన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే అణ్వేషిత ప్రయోగ నైపుణ్య పరీక్షా పేపర్లను ఆయన ఆవిష్కరించారు. ఫోరంఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలకు ఇంతపెద్దఎత్తున విద్యార్థులు తరలిరావటం అభినందనీయమన్నారు. విద్యార్థులు చిన్నతనంనుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పరీక్షలకు వివిధ ప్రాంతాలనుంచి సుమారు 500మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగరాజశేఖర్, ఎంవీఎస్ రెడ్డి, ఫాస్ట్ సభ్యులు శివరామకృష్ణ, గణపతి, సరస్వతి, ఖాజా, సుధ తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష పేపర్లను విడుదల చేస్తున్న అతిథులు

తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు: 500 గిరిజన జనాభా గల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని సేవాలాల్ జనసమితి జిల్లా అధ్యక్షుడు భూక్యా శివనాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో భారతికి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి మూడున్నర ఏళ్లు గడిచి ఇంకా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. పంచాయతీలు ఏర్పాటు కాకపోవడంతో తగినన్ని నిధులు రావడం లేదన్నారు. గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రవీందర్‌నాయక్, బి. వంశీనాయక్, రాంబాబునాయక్, దేవీలాల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌కు నిప్స్ విద్యార్థి కార్తీక్

పాల్వంచ: పాల్వంచ ఎన్ఎండీసీ కాలనీలోని న్యూ ఇందిరాప్రియదర్శిని పాఠశాల విద్యార్థి కార్తీక్ ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. తొమ్మిదో తరగతి చదువుతున్న బి.కార్తీక్ షాట్ పుట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అక్కడి జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో కార్తీక్ అండర్ 14 విభాగంలో చూపిన ప్రతిభకు గాను ప్రభుత్వం అతనికి నగదు పారితోషికంతో పాటు బహుమతితో సత్కరించింది. ఈమేరకు విద్యార్థిని కేఎల్ఆర్ విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ కాటిరెడ్డి మణి శనివారం అభినందించారు. జాతీయస్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుమతి, పీఈటీ సతీష్‌లు పాల్గొన్నారు. విద్యాసంస్థల కార్యదర్శి వై మధుసూదన్‌రెడ్డి సైతం హర్షం వ్యక్తం చేశారు.



కార్తీక్‌ను అభినందిస్తున్న మణి

సంక్షిప్తంగా..

- సుజాతనగర్ మండల పరిధిలోని వేపలగడ్డ జ్యోతిరావుపూలే గురుకుల బాలుర పాఠశాల, సింగభూపాలెం, బేతంపూడి, జామ్లాతండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశామని పీహెచ్‌సీ వైద్యురాలు సువర్ణ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఐదువారాలపాటు ఉంటుందన్నారు.
- పాల్వంచ కేజీఎం, బీసీఎం ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు మీజుల్స్ రూబెల్లా టీకాలను శేఖరం బంజర వైద్యాధికారి డాక్టర్ నామా బుచ్చయ్య, సిబ్బంది వ్యాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి జీ. ముత్యం ప్రారంభించారు.
- కొత్తగూడెం సురక్ష హాస్పటల్‌లో ఆదివారం జరిగే ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు డాక్టర్ జి. రవిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేకంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందన్నారు.

ట్రైకార్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లెందురూరల్: గిరిజన నిరుద్యోగ యువతకు 2017-18 ఆర్థిక సంవత్సరంలో అందిస్తున్న ట్రైకార్ రుణాలకు అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో కనకదుర్గ శనివారం తెలిపారు. ఇల్లెందు మండలానికి వివిధ క్యాటగిరిల్లో 149 యూనిట్లు మంజూరయ్యాయని వివరాలకు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - లై
లలిత్ కళామందిర్ - జయ జానకి నాయక
శ్రీ సీతారామ - నేనే రాజు నేనే మంత్రి

చిగురిస్తున్న ఆశలు

● కురుస్తున్న వర్షాలతో అన్నదాత ఆనందం ● వ్యవసాయ పనుల్లో నిమగ్నం

ఇల్లెందురూరల్: పది రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుల మొహంలో చిరునవ్వు చిగురించింది. ఈ వానల మూలంగా పంటలకు ప్రాణం పోసినట్లయింది. పత్తి, మొక్కజొన్న, పెసర, మినుము తదితర పంటలను రైతులు సాగుచేశారు. ఇల్లెందు మండలంలో 4వేల హెక్టార్‌లో పత్తి, 5వేల హెక్టార్‌లో మొక్కజొన్న, 500 ఎకరాల్లో పెసర, 100 ఎకరాల్లో మినుము, 250 ఎకరాల్లో ఇతర పంటలను రైతులు సాగుచేస్తున్నారు. పంటలు ఎదిగే దశలో వర్షం ముఖం చాటేయడంతో ఎండుముఖం పట్టింది. ప్రస్తుత వర్షాల మూలంగా పంటలకు జీవంపోసినట్లయింది. పంటలు ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో కురిసిన వర్షాలతో పంటలు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఎరువులు వేయడం, కలుపు తీయడం, పాటుచేయడం, పురుగు మందులను పిచికారి చేయడం తదితర పనుల్లో రైతులు బిజీబిజీ అయ్యారు.


ఇల్లెందులో కురుస్తున్న వర్షం

వర్షం వైపు అన్నదాత చూపు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షం కురిసిందని ఆశపడిన రైతులు సాగుచేసిన పంటలు మొలకెత్తిన నెలరోజుల నుంచి వాడిపోవడం ప్రారంభమయ్యాయి. ఎటుచూసిన వాడిపోయిన పత్తి, ఎండిపోయిన మొక్కజొన్న చేలు కనిపించడంతో రైతుఉ తీవ్ర ఆందోళన చెందారు. వర్షం ఎప్పుడొస్తుందోనని ఆకాశం వైపు ఎదురుచూసిన రైతుకు పది రోజులుగా కురుస్తున్న వర్షాలతో సంతోషిస్తున్నారు. మూడేళ్లుగా పంట దిగుబడి రాక, గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ ఏడాదైనా అధిక దిగుబడులు సాధించి, చేసిన అప్పులు తీరుద్దామన్న ఆశతో రైతులు పంటలు సాగు చేస్తున్నారు.


ఏపుగా పెరిగిన పత్తి

పంటలకు ప్రాణం పోసింది

● బింగి కృష్ణ (రైతు, రేపల్లెవాడ)

ఈ వర్షం ఎంతో మంది రైతులకు సంతోషాన్నిచ్చింది. ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసింది. మరో వారం రోజులు వర్షాలు పడకపోతే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లేది. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి వేసిన పంటలు చేనుల్లోనే ఎండిపోతుంటే రైతులకు కంటిమీద కునుకులేదు. వరుణ దేవుడు సకాలంలో కరుణించాడు.

హాజరుశాతం పెంచాలి

ఐటీడీఏ డీటీడీవో రామ్మూర్తి
ఇల్లెందులోని ఆశ్రమ పాఠశాలల సందర్శన


విద్యార్థులతో మాట్లాడుతున్న రామ్మూర్తి

ఇల్లెందురూరల్: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఐటీడీఏ డీటీడీవో సీహెచ్. రామ్మూర్తి కోరారు. శనివారం మండలంలోని పలు గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని కోరారు.

దాడులకు వ్యతిరేకంగా డీవైఎఫ్ఐ నిరసన

ఇల్లెందుటౌన్: దేశంలో దళితులు, ముస్లింలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇల్లెందులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోగల అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కళ్లకు నల్లవస్త్రం కట్టుకోని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రాందేవ్‌బాబు మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ నాయకులు గోరక్షక దళాల పేరుతో ముస్లింలు, దళితులపై దాడులు చేసి హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఆహార అలవాట్లపై నిషేధం విధించడం సరికాదన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పాలడుగు రాకేష్, రుద్రరాజు, నగేష్, సమ్మయ్య, వీరస్వామి, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న నాయకులు

నాగమ్మ ఆలయ కమిటీ ఏర్పాటు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని స్టేషన్‌బస్తీలో శనివారం నాగమ్మ ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు. నూతనంగా ఆలయాన్ని నిర్మించి కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కరెంట్ శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా జేకే ప్రసన్నస్వామి, కొండపల్లి కోటేశ్వర్‌రావు, కంచెర్ల సూర్యనారాయణ, ముద్రగడ వంశీ, అధ్యక్షుడిగా కంచెర్ల సూర్యనాగ, ఉపాధ్యక్షులుగా గుండెబోయిన కనకలక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా బానోత్ రవినాయక్, సహాయ కార్యదర్శిగా హరిగోపాల్‌శర్మ, కోశాధికారిగా పగడాల చందు, న్యాయ సలహాదారులుగా దంతాల ఆనంద్, వరాల నర్సింహారావు, సుంకరబోయిన సత్యనారాయణ, ప్రచార కార్యదర్శులుగా మామిడి శ్రీధర్, గాజుల పిచ్చయ్య, ఒరెం వెంకటేశ్వర్లు, బరిగెల కోటమ్మలతోపాటు మరో 15 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు కరెంట్ శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త మోతె రామలింగస్వామిలు మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గంలో మొదటిసారిగా నాగమ్మ ఆలయం నిర్మించడం జరిగిందన్నారు. ఎంతో నిష్టతో, భక్తిశ్రద్ధలతో నాగమ్మ ఆలయం నిర్వాహణ, పూజలు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే విగ్రహాల ఏర్పాటుతోపాటు ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. దాతలు సహకరించాలని కోరారు.

బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఇల్లెందుటౌన్: ఇల్లెందు మునిసిపాలిటీ వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న అర్జున్ మోచి శుక్రవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడిన విషయం విధితమే. కాగా అర్జున్‌మోచి కుటుంబానికి శనివారం పట్టణంలోని 14వ నెంబర్‌బస్తీ నివాస గృహంలో మునిసిపల్ కమిషనర్ ఎం. రవిబాబు రూ. 15వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొప్పుల ఉమారాణి, తిరుపతిరావు, సుదర్శన్‌కోరి, రవినాయక్, డీఈ బోజ్యానాయక్ పాల్గొన్నారు.

నేడు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు

ఇల్లెందుటౌన్: జ్ఞాపకశక్తి, వ్యక్తిత్వ వికాసంపై ఆదివారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు సాయిచరణ్‌తేజ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని 24ఏరియా సింగరేణి కమిటీ హాల్‌లో సదస్సు జరుగుతుందని, ఇంటర్నేషనల్ సైకాలజిస్ట్ గణేష్‌కుమార్ హాజరై ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

'నల్లగొండ మునిసిపల్ వైస్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి'

ఇల్లెందుటౌన్: నల్లగొండలో 99 టీవీ ఛానెల్ ప్రతినిధిపై అకారణంగా దాడిచేసిన నల్లగొండ మునిసిపల్ వైస్‌చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని ఇల్లెందు పీఅండ్ఈ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మోటార్‌సైకిల్ ర్యాలీ అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి రమణ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకు వస్తున్న జర్నలిస్టులపై అకారణంగ దాడులకు పూనుకోవడం అప్రజాస్వామికమన్నారు. 99 రిపోర్టర్‌పై దాడి చేసిన నల్లగొండ మునిసిపల్ వైస్‌చైర్మన్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న జర్నలిస్టులు

ఏఐఎస్ఎఫ్ పట్టణ కమిటీ ఎన్నిక

ఇల్లెందుటౌన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఇల్లెందు పట్టణ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా సాయిశషాంక్, ప్రధాన కార్యదర్శిగా ఎం. వేణు, సహాయ కార్యదర్శులుగా ఎస్కే. హబీబ్‌పాషా, ఎన్. అభిషేక్, ఉపాధ్యక్షుడిగా వీ. నవీన్, కోశాధికారిగా నరేందర్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

పట్టణ క్రమబద్ధీకరణ చేపట్టాలి: బీజేపీ

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణాన్ని క్రమబద్ధీకరించాలని బీజేపీ నాయకుడు నాళ్ల సోమసుందర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ సమస్యలపై కమిషనర్ రవి బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకపక్షం ఏకపక్షంగా పెంచిన వృత్తి పన్నులను, నీటి పన్ను పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిరమాకాంతం, వీ. రవి, సుక్లాల్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, మాదంశెట్టి నాగేశ్వర్‌రావు, అనిల్‌కుమార్‌పాసి పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ఇల్లెందుటౌన్: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఇల్లెందులో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు అందించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫోటోస్పాట్ మాస పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారుతి ప్రకాశ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అనేక వ్యయప్రయాసాలకోర్చి ఫోటోగ్రఫీ చేస్తున్నప్పటికీ చాలిచాలని జీవితాలు వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సుమిత్ర, చిన్ని, టేజర్, నగేష్, నరేందర్, జగదీశ్, ప్రవీణ్, మాధవ్, వెంకటేష్, సంతు పాల్గొన్నారు.


రోగులకు పండ్లు అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

'పిల్లలందరికీ టీకాలు వేయించాలి'

ఇల్లెందురూరల్: తొమ్మిది నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాల బాలబాలికలందరికీ తట్టు, రూబెల్ల నివారణ టీకాలు వేయించాలని తహసీల్దార్ శ్రీనివాసులు కోరారు. శనివారం సుభాశనగర్ ఆశ్రమ పాఠశాలలో చిన్నారులకు టీకా వేశారు.రొంపేడ్ పంచాయతీ 21ఫిట్ ఏరియాలో అంగన్‌వాడి కేంద్రల్లో స్థానిక ప్రజాప్రతినిధులు చిన్నారులకు టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పూనెం సురేందర్, రాంబాబు, రమేష్, ఏఎన్ఎంలు పద్మ, మేరి, సుజాత పాల్గొన్నారు.


టీకా వేస్తున్న వైద్య సిబ్బంది